జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :36 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 31 అక్టోబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను




జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489




## రైతులకు వేదన మిగిల్చిన తుఫాన్

అధికారులు క్షేత్రస్తాయిలో పర్యటించాలి నష్టాలను అంచనా వేసి వివరాలను తెలియచేయాలి విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి వివరాలు ఎప్పటికప్పుడు మంత్రులకు చేరవేయాలి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ రెడ్డి నేడు వరంగల్, హుస్నాబాద్‌లలో సిఎం పర్యటన

2లో..





# తుపాను నష్టం రూ.5,265 కోట్లు

వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు
ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం
ముందస్తు చర్యలతో నష్టాన్ని నివారించాం
సకాలంలో విద్యుత్ పునరుద్ధరించాం
అధికారులు సమన్వయంతో పనిచేయడంతో తప్పిన ముప్ప
అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు

అంతర్వేది వద్ద తీరం దాటడంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయన్నారు. శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా తుపాన్ పరిస్థితిని అంచనా వేశామన్నారు. అంతర్వేది వద్ద తీరం దాటి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని చెప్పారు.

**అమరావతి:** 'మొంథా' తుపాను వల్ల రాష్ట్రానికి రూ.5,265 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మొంథా తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేశామని, అందుకే నష్టం తగ్గిందన్నారు. వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. తుపాను వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోలేదన్న ఆయన.. 120 పశువులు మృత్యువాత పడినట్లు పేర్కొన్నారు. నీటిపారుదల శాఖకు సంబంధించి ఈసారి నష్టం తక్కువే ఉందన్నారు. తుపాను నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నష్టం వివరాలను అధికారులు ఆయనకు వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి కుటుంబాన్ని, ఇంటినీ జియోట్యాగింగ్ చేయగలిగాం. తుపాను వల్ల మారుతున్న పరిణామాలకు తగ్గట్లుగా నిర్ణయాలు తీసుకున్నాం. గతంలో విద్యుత్ సరఫరా ఆగితే 10 గంటల వరకు వచ్చేది కాదు. ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఆగినా 3 గంటల్లోనే పునరుద్ధరణ జరిగింది. అధికారులు అందరూ నిబద్ధతతో పని చేశారు. చాలా సంతోషంగా ఉందన్నారు. . ఓ వైపు వర్షం పడుతున్నా.. కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి ఇబ్బందులు లేకుండా చేశారు. గతంలో చెట్లు కూలితే.. తొలగించేందుకు వారం పట్టేది. ప్రకృతి విపత్తులను ఎవరూ ఆపలేరు.. ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించవచ్చని చంద్రబాబు తెలిపారు. మొంథా తుపాన్ మనతో దాగుడుమూతలు ఆడి.. సమస్యలు సృష్టించిందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అయితే టెక్నాలజీ సాయంతో ఈ తుపాన్ నష్టాన్ని తగ్గించామని ఆయన చెప్పారు. అంతర్వేది వద్ద తీరం దాటడంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయన్నారు. శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా తుపాన్ పరిస్థితిని అంచనా వేశామన్నారు. అంతర్వేది వద్ద తీరం దాటి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని చెప్పారు.అయితే కాకినాడలో ఈ తుపాన్ క్రాస్ చేస్తుందని అనుకున్నామని.. కానీ చివరకు నరసాపురం వద్ద తీరం దాటిందని సీఎం చంద్రబాబు వివరించారు. వారం రోజుల్లోనే పరిస్థితులను చక్కదిద్దామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేశామని.. అయితే అనుకున్న చోట కాకుండా వేరే ప్రాంతాల్లో వర్షాలు కురిశాయని వివరించారు. ఈ తుపాన్ తీరం దాటినా.. తెలంగాణలో వర్షాలు అధికంగా కురిశాయని తెలిపారు. గతంలో బుడమేరు వరదను సైతం ఎదుర్కొన్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

భారీ వర్షాల కారణంగా ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేశామన్నారు. విపత్తుల సమయంలో అన్నింటినీ సరిచేశామని చెప్పారు. ఇక గ్రామ, వార్డు సచివాలయాలను యాక్టివ్ చేశామన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలో అధికంగా వర్షాలు పడ్డాయని తెలిపారు. వర్షాల వల్ల వరదలు వచ్చాయని.. పులిచింతల వద్ద భారీగా వరద నీరు వచ్చి చేరిందని వివరించారు.



2లో..

## తుపాన్‌తో వరిపంటకు తీవ్ర నష్టం

పైరు పొట్ట దశలో ఉండగా తుపాను దెబ్బ
15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి
రైతులకు తోడుగా నిలబడాలని పార్టీ నేతలకు జగన్ పిలుపు



2లో..

## ప్రజలు కష్టాల్లో ఉంటే అబద్ధాలు ప్రచారమా

జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు

## చంద్రబాబు ముందస్తు చర్యలతో నష్టనివారణ



2లో..

46 వేల హెక్టార్లలో వరికి నష్టం కలిగింది
14 వేల హెక్టార్లలో దెబ్బతిన్న ఉద్యాన పంటలు
కృష్ణాజిల్లా అవనిగడ్డలో పర్యటించిన డిప్యూటి సిఎం
బాధిత రైతులతో మాట్లాడి భరోసా ఇచ్చిన పవన్ కళ్యాణ్

'మొంథా' తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కూడా ఉన్నారు. అలాగే పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు.



2లో..

## తన రాజకీయ జీవితంపై బురదజల్లే యత్నం

తరచూ పార్టీ మారుతున్నారంటూ దుష్ప్రచారం
మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అసహనం



# వరంగల్ ముంపు ప్రాంతాల్లో పోలీస్ సేవలు

హైదరాబాద్ నుంచి హైడ్రా టీమ్‌లను పంపించండి
తక్షణ సహాయక చర్యలకు పడవలను పంపించాలి
వరదల్లో చిక్కుకున్న వారికి డ్రోన్ల సాయంతో ఆహారం
సీఎస్, డీజీపీకి ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** వరంగల్‌లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పోలీసుల సేవలను వినియోగించుకోవాలని, అవసరమైతే హైదరాబాద్ నుంచి హైడ్రా టీమ్‌లను, అవసరమైన సామగ్రిని పంపించాలని సీఎస్, డీజీపీలను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వరంగల్లో తక్షణ సహాయక చర్యలకు అవసరమైనన్ని పడవలను అక్కడికి పంపించాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని తక్షణమే తరలించాలని సీఎస్, డీజీపీకి ఆదేశించారు. హైదరాబాద్ నుంచి హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్లో వరద ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ఎక్కడైనా వరదలో ఇండ్ల కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగునీటితో పాటు, ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని సూచించారు. వరంగల్లో వరద బాధితులకు అందించే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, 24 గంటలు పరిస్థితిని పర్యవేక్షించేందుకు వీలుగా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. మొంథా తుపాను వరంగల్ జిల్లాను ముంచెత్తింది. భారీ వరదలకు అనేక ప్రాంతాలు నీటమునిగాయి. ఈ క్రమంలో జిల్లాలో వరదలపై

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని అన్నారు. వరంగల్ జిల్లాకు వెళ్లనున్న సీఎం... వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. నేడు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. కాగా.. వరంగల్ నగరాన్ని మొంథా తుపాను అతలాకుతలం చేసింది. భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. అనేక ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. వరంగల్ నగరంలోని 30 ముంపు

కాలనీలతో పాటు హనుమకొండలోని 15 ముంపు కాలనీవాసులను

సురక్షితంగా పునరావాస కేంద్రాలకు డిజాస్టర్ సిబ్బంది తరలించింది. హనుమకొండలో మూడు పునరావాస కేంద్రాలు, వరంగల్లో 9 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 1200 మందిని సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించారు. గ్రేటర్ పరిధిలో ఏడు ప్రత్యేక బృందాలను వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ ఏర్పాటు చేసింది. ఏడు బృందాల ద్వారా సహాయ చర్యలను సిబ్బంది చేపట్టింది. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో పాఠశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు.



2లో..

## జూబ్లీహిల్స్ కోసమే అజార్‌కు మంత్రి పదవి

ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాటు విమర్శలు



2లో..

## మా రెండేళ్ల పాలన గురించి కాదు

పదేళ్లలో మీరేం చేశారో చెప్పండి
కెటిఆర్ విమర్శలకు మంత్రి వివేక సవాల్



2లో..

## ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులా?

రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ బండి

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

## తన రాజకీయ జీవితంపై బురదజల్లే యత్నం

యాదాద్రి భువనగిరి: తాను పార్టీ మారుతున్నట్టు వస్తున్న వార్తలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖండించారు. రాజకీయంగా తాను ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు ఆయనే ప్రెస్ మీట్ పెట్టి చెబుతాను అంటూ క్లారిటీ ఇచ్చారు. పార్టీ మార్పు అంటూ తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని లక్కారం, చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని చెరువులను పరిశీలించి గంగ పూజను నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చెరువు నిండినప్పుడు కాలనీలు జలమయం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం, రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..' చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి 500 కోట్ల రూపాయలతో ప్రణాళిక రూపుదిద్ద బోతున్నాం. చౌటుప్పల్ చెరువుకు ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తుగా ప్రణాళికలు వేసి దండు మల్కాపురం, లక్కారం వద్ద వరద నీటిని డైవర్ట్ చేయడంతో మున్సిపాలిటీ ప్రజలకు వరద ముప్పు తప్పిందని తెలిపారు. ఫార్టీ మారుతున్నానని సొంత పార్టీ వాళ్లు, బయట పార్టీ వాళ్లు నాపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలు దుష్ప్రచారాలను ఎవరు నమ్మవద్దు. నేను ఏదైనా నిర్ణయం తీసుకున్నట్లయితే స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి మరి ప్రకటిస్తాను. నేను ప్రస్తుతం సిన్సియారిటీ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తను, ఎమ్మెల్యేను.. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే పని చేస్తాను. క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కార్యకర్తగా అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా దానికి కట్టుబడి ఉంటా. నా ముందు మునుగోడు అభివృద్ధి తప్ప, మరో ఆలోచన లేదు. నాపై సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారాలను నమ్మవద్దు అంటూ కామెంట్స్ చేశారు.

## మా రెండేళ్ల పాలన గురించి కాదు

హైదరాబాద్: రెండేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని కేటీఆర్ అంటున్నారని.. పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో కేటీఆర్ చెప్పాలని మంత్రి వివేక్ అన్నారు. బీఆర్ఎస్ రాజకీయ కుట్రతో కాంగ్రెస్ ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తోందని అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ పరిధిలోని షేక్ పేట్ డివిజన్ లో ఎన్నికల ప్రచారంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పేదల పక్షాన నిలబడే వ్యక్తిని కాబట్టే అధిష్టానం తనను ఇంచార్జిగా నియమించిందని అన్నారు. షేక్ పేట్ డివిజన్ అభివృద్ధి చెందలేదంటే పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ను ప్రశ్నించాలని అన్నారు మంత్రి వివేక్. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని కేసీఆర్ మోసం చేశారని... పదేళ్లలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారో చెప్పాలని అన్నారు. షేక్ పేట్ డివిజన్ లో చాలా సమస్యలు ఉన్నాయని.. పదేళ్లలో బీఆర్ఎస్ పట్టించుకోలేదని మండిపడ్డారు. ముస్లిం మైనారిటీ నుండి గతంలో మహమూద్ అలీ మంత్రిగా పని చేసారని.. ఆయన ముస్లిం సమాజానికి ఏం చేయలేదని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అజారుద్దీన్ ని మంత్రి చేస్తోందని.. ఎమ్మెల్సీగా ముస్లిం మైనారిటీ వ్యక్తికి అవకాశం ఇస్తే బీఆర్ఎస్ అడ్డుకున్నారని అన్నారు మంత్రి వివేక్. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటేనని.. బీఆర్ఎస్ కు ఓటేస్తే.. బీజేపీకి వేసినట్లేనని అన్నారు. ఇంకా మూడేళ్ళ పాటు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని.. కాంగ్రెస్ వల్లే ఇక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇస్తామని బీఆర్ఎస్ గతంలో హామీ ఇచ్చి మోసం చేసిందని అన్నారు మంత్రి వివేక్. 28 రాష్ట్రాల్లో దొడ్డు బియ్యం ఇస్తున్నారని.. సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు మంత్రి వివేక్.

## తుపాన్‌తో వరిపంటకు తీవ్ర నష్టం

అమరావతి: తుపాను కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. ముఖ్యంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మోంథా తుపాను నేపథ్యంలో పార్టీ నేతలతో వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను ప్రభావంపై పార్టీ నేతలతో చర్చించారు. పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను దెబ్బపడింది. దీనివల్ల దిగుబడులు బాగా దెబ్బతింటాయి. నేలకొరిగిన పంట తిరిగి నిలబడ్డం కష్టమయ్యే పరిస్థితి. దాదాపు 25 జిల్లాల్లో ప్రభావం చూపింది. ఉన్న సమాచారం ప్రకారం 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. 11 లక్షల ఎకరాల్లో వరి పంటకు నష్టం దాటిల్లింది. 1.14 లక్షల ఎకరాల్లో పత్తి, 1.15 లక్షల ఎకరాల్లో వేరు శనగ, 2 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 1.9 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలు దెబ్బతిన్నాయి. పార్టీ పరంగా రైతులకు తోడుగా నిలబడాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. మన ప్రభుత్వంలో ఆర్బీకేల వ్యవస్థ అప్రమత్తంగా ఉండేది. ప్రతి పంటకూ ఇ-క్రాప్ చేసే వాళ్లం. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు సమన్వయం తో గట్టిగా పనిచేసేది. ఉచిత పంటలబీమాతో రైతులకు భరోసా ఉండేది. 80 లక్షల మంది రైతులు ఉచిత పంటల బీమా అందుబాటులో ఉండేది. 70 లక్షల ఎకరాల పంట బీమా పరిధిలో ఉండేది. ఇవాళ ప్రీమియం కట్టిన రైతులు 19 లక్షలమందికి మాత్రమే బీమా అందుబాటులో ఉంది. మిగిలిన రైతుల పరిస్థితి ఏం కావాలి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు మనం అండగా ఉండాలన్నారు. 16 నెలల్లో అల్పపీడనలు, వాయుగుండాలు, తుపాన్లు కారణంగా 16 వచ్చాయి. ఎంతమందికి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందింది, నష్టపోయిన రైతులను ఎంతమందిని ఆదుకున్నారు చూస్తే.. గుండుసున్నాయే కనిపిస్తుంది. ఏ రైతునూ ఆదుకున్న పరిస్థితి లేదు. ఇ-క్రాప్ అందించిన పరిస్థితి కూడా లేదు. వాళ్లు వేసిన అరకొర లెక్కల ప్రకారమే 5.5 లక్షలమంది రైతులకు రూ.600 కోట్లు పెండింగ్‌లో పెట్టారు.

## ప్రజలు కష్టాల్లో ఉంటే అబద్ధాలు ప్రచారమా

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు**

విజయవాడ:రాష్ట్ర ప్రజలు కష్టాల్లో ఉంటే.. గదిలో కూర్చొని జగన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి.. సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మొంథా తుపాను నేపథ్యంలో కృష్ణా జిల్లా పెనమలూరు, వెంట్రుపగడలో మంత్రి పర్యటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదు రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా.. కేవలం విమానం లేదన్న సాకుతో బెంగళూరు నుంచి రాని వ్యక్తి.. గదిలో కూర్చొని విష ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పంటల బీమాపై జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. దమ్ముంటే టెలీకాన్ఫరెన్స్‌లో చేసిన వ్యాఖ్యలపై జగన్ చర్చకు రావాలి. వాస్తవ నివేదికలతో మేం కూడా చర్చకు వస్తాం. గత ప్రభుత్వం 40? కూడా చేయని ఈ-క్రాప్‌ను మేం 95శాతం చేశాం. మామిడికి కేజీకి రూ.4 ఇచ్చి రూ.300 కోట్లు ఖర్చు పెడితే.. మామిడి రైతులను పట్టించుకోలేదని దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వ బీమా వాటా చెల్లించలేదని సాక్షాత్తు అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి బహిరంగంగా చెప్పారు. రైతుల ప్రతి విషయంలోనూ అబద్ధాలు ప్రచారం చేస్తూ.. వైకాపా నేతలు అభాసుపాలవుతున్నారని అచ్చెన్నాయుడు అన్నారు.

# ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులా?



హైదరాబాద్ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు అడిగితే కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేయించడం దుర్మార్గమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఫీజు బకాయిల కోసం కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు, సిబ్బంది ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 6 గ్యారంటీలు ఇస్తామని ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏం చేయాలి? మాట తప్పిన కాంగ్రెస్ నేతలపై విజిలెన్స్ దాడులు చేస్తారా? ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో 15 లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నారో లేదా? అని ప్రశ్నించారు. సర్టిఫికెట్లు రాక, ఉద్యోగాల్లో చేరలేక, ఉన్నత చదువులకు వెళ్లలేక విద్యార్థులు ఆందోళన పడుతున్నరన్నారు. నాలుగేళ్లుగా ఫీజు బకాయిలు చెల్లించకపోతే విద్యా సంస్థలు నడిచేదెలా? అధ్యాపకులకు జీతభత్యాలు, అ÷-దదె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించేదెలా? అని నిలదీశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ పథకానికి తూట్లు పొడుస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఫీజు బకాయిల కోసం ఎందాకైనా పోరాడాన్నారు. కాలేజీలు, విద్యార్థుల పోరాటానికి బీజేపీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు.



## జూబ్లీహిల్స్ కోసమే అజార్‌కు మంత్రి పదవి

**ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాటు విమర్శలు**

హైదరాబాద్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తున్నదని చెప్పారు. అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపద మొక్కులు మొక్కుతున్నదని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్, దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక అని చెప్పారు. ఈమేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# చంద్రబాబు ముందస్తు చర్యలతో నష్టనివారణ



విజయవాడ: ముందస్తుగా తీసుకున్న చర్యలతో తుఫాన్ నష్ట నివారణ కొంత వరకు తగ్గించగలిగామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలకు ఎలర్ట్ మెసేజ్‌లు కూడా పంపామని.. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని వెల్లడించారు. అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేసిందని కొనియాడారు. కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించారు.కోడూరు మండలం కృష్ణాపురం గ్రామంలో పర్యటించారు. 'మొంథా' తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కూడా ఉన్నారు. అలాగే పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... మొంథా తుపాను ప్రభావంతో 46 వేల హెక్టార్లలో వరి, 14 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బ తిన్నాయని వెల్లడించారు. చెట్టు మీద పడి కోయ సుబ్బారావు అనే వ్యక్తి చనిపోవడం బాధాకరమన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు బియ్యం ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. ఇళ్లకు వెళ్లే సమయంలో కూడా ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇస్తున్నామని చెప్పారు. డ్రైన్ల పూడికతీతల ద్వారా నీరు నిల్వ లేకుండా చేశామన్నారు. ముందస్తుగా తీసుకున్న చర్యల వల్ల నేడు నష్టం చాలా వరకు తగ్గిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆక్వా రైతుల ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని.. సీఎం చంద్రబాబుతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు పాడైతే యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తామన్నారు. రెండు రోజుల్లో మొత్తం చెత్తను క్లీన్ చేసేలా వేలాది మంది సిబ్బంది పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రచారం ఉధృతం

**కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటాపోటీ ప్రచారం**



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా మంత్రులు ప్రచారం చేపట్టారు. యూసుఫ్‌గూడ డివిజన్‌లోని శ్రీ కృష్ణనగర్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్ రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు ఓ హోటల్‌లో దోసెలు వేసి సందడి చేశారు.ఇకపోతే బిఆర్ఎస్ కూడా ప్రచారం ఉధృతం చేసింది. మన బతుకులకు భరోసానిచ్చిన కారు గుర్తుకు ఓటు వేయాలి.. బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలని బోరబండ డివిజన్ ఇంచార్జ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని ఈరోజు బోరబండ డివిజన్ బాబా సైలానీ నగర్‌లో మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతుగా వారి కుమార్తెలు దీక్షిత, అక్షితలతో కలిసి కేపీ వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు మొండి చెయ్యి చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో మన బతుకులకు భరోసానిచ్చిన బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ 3వ నెంబర్‌పై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొథా తుఫాన్‌తో రోడ్లకు దెబ్బ

**334 లోకేషన్స్‌లో 230 కి.మీ ధ్వంసం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి**



హైదరాబాద్:మొంథా తుఫాను ప్రభావంతో తో ఆర్ అండ్‌బీ రోడ్లు 334 లోకేషన్స్‌లో 230 కి.మీ దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రోడ్లు భవనాలు శాఖ పూర్తి అప్రమత్తంగా ఉందని వెల్లడించారు. తాజాగా తుఫాన్ ఎఫెక్ట్స్‌పై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి మాట్లాడారు. నిన్న అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు.. దెబ్బతిన్న, కోతకు గురైన రోడ్లు, బ్రిడ్జిలు, కాజ్‌వేల తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు రూ. 7కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ. 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు రూపొందించినట్లు స్పష్టం చేశారు. తుఫాన్ వల్ల అకాల వర్షాలతో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వరి, పత్తి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని తెలిపారు. వరి ధాన్యం సుమారు 2లక్షల మెట్రిక్ టన్నులు ఐకేపీ సెంటర్లో ఉంది. మన ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం.. తడిసిన ధాన్యాన్ని కూడా కొని వెంటనే మిల్లులకు తరలించేలా ముఖ్యమంత్రి, సివిల్ సప్లై మినిస్టర్ చొరవ చూపాలి. సేకరించిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించేలా.. మిల్లర్లు వెంటనే ఆ ధాన్యాన్ని తీసుకునేలా చూడండి.. పత్తి తేమ శాతానికి సంబంధించి ఇప్పటికే సీసీఐ ఛైర్మన్ లలిత్ కుమార్ గుప్తాను ముంబై వెళ్లి మరి కలిసి రైతుల పక్షాన ప్రత్యేక విజ్ఞప్తి చేశాను.. తేమ శాతంలో సడలింపులు ఇచ్చి తెలంగాణ పత్తి రైతులను ఆదుకోవాలని కోరాను. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన ఉమ్మడి నల్గొండ జిల్లా రైతాంగంపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి కి రిక్వెస్ట్ చేస్తున్నాం.' అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## పిల్లల ప్రాణాలతో చెలగామొద్దు: సజ్జన్నార్



హైదరాబాద్: ఒక చేతిలో గొడుగు, మరో చేతిలో హ్యాండిల్ పట్టుకొని ఓ ద్విచక్రవాహనదారుడు ప్రమాదకర రీతిలో పిల్లలను స్కూలుకు తీసుకెళ్లిన ఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పందించారు. గుడిమల్కాపూర్‌లో ఓ వ్యక్తి చిన్నారులను బైక్‌పై ప్రమాదకరంగా తీసుకెళుతుండటంపై 'ప్రమాదమని తెలిసీ ప్రాణాలతో చెలగాటం ఆడడటంపై ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఇలా బైక్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు పట్టు తప్పితే బాధ్యులెవరని ప్రశ్నించారు. వర్షంలోనూ పిల్లల చదువుపై ఉన్న శ్రద్ధ.. ట్రాఫిక్ రూల్స్ నేర్పించడంలో ఎందుకు ఉండడం లేదన్నారు. ఇలా ప్రమాదకర ప్రయాణం చేస్తూ చిన్నారుల ప్రాణాలతో చలగాటమాడొద్దని సూచించారు. ప్రజలంతా ఆలోచించాలని, ట్రాఫిక్ రూల్స్ విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని ఈ సందర్భంగా సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**పంట నష్టపోయిన ప్రాంతాల్లో మంత్రి పొన్నం పర్యటన**



సిద్దిపేట: సిద్దిపేట జిల్లా కోహెడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పర్యటించారు. పోరెడ్డిపల్లి గ్రామంలో భారీ వర్షం కారణంగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. వరదలతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. పంట నష్టంతో ఆవేదన చెందుతున్న రైతులతో మాట్లాడారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని.. పూర్తిగా జలమయం అయిందని తెలిపారు. రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. కొట్టుకుపోయిందని అన్నారు. వర్షాలకు రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయని చెప్పారు. ఇప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని.. హుస్నాబాద్‌లో పర్యటించాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశామన్నారు. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలని.. ఇక్కడ పర్యటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని బాధ్యతగా రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరదలు వచ్చినప్పుడు అధికారులు ప్రజల మధ్యే ఉండి నష్టపోయిన పంటలను అంచనా వేయాలని, భారీ వరదలకు జరిగిన నష్టాన్ని మొత్తం రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు

# తడిచిన ధన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి.!

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



మొంత తుఫాన్ కి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మొంత తుఫాన్ ప్రభావం వల్ల సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్ నియోజకవర్గం ఆరు మండలాలలో అకాల వర్షం కారణంగా, రైతుల యొక్క ధాన్యం నీటిమట్టం కోట్టకపోవడం, నీట మునగడం అత్యంత దురదృష్టకరమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. నీట మునిగిన వరి పంటను పరిశీలించి సంబందిత అధికారులతో మాట్లాడి వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామాలలో ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తూ ఎలాంటి షరతులు లేకుండా, తేమ శాతం కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షం నీటిలో కొట్టుకుపోయిన ధాన్యాన్ని గుర్తించి ఆర్థిక సాయం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు డిమాండ్ చేశారు.

# వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ కార్తీక్

**ఉదయం న్యూస్ చాగలమర్రి**




చాగలమర్రి మండలంలోని నేలంపాడు గ్రామంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను గౌ. జిల్లా సంయుక్త కలెక్టర్ కార్తీక్ పరిశీలించడం జరిగింది. మోంతా తుఫాను వల్ల దెబ్బతిన్న పంటలకు పంట నష్టం వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖలు సంయుక్తంగా ఒక బృందంగా ఏర్పడి నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక రెండు మూడు రోజుల్లో పంపించావలసినదిగా ఆదేశించారు. ఈ పంట నమోదు జరిగి పంట నష్టం కలిగిన రైతులు తమ పొలం పరిధిలోని రైతు సేవా కేంద్రం నందు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ , మండల వ్యవసాయాధికారి, ఎం.పి. డి. ఒ గ్రామ వ్యవసాయ మరియు రెవెన్యూ సిబ్బంది ఇతర రైతులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు... ఎస్సై బాల నరసింహులు

**వ్యాసరచన పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన ఎస్ఐ.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తుగ్గలి ఎస్సై బాల నరసింహులు తెలియజేశారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామం నందు ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాల యందు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, పాఠశాల పరీక్షలలో ఉత్తమ మార్కులు తెచ్చుకున్న విద్యార్థినీలకు తుగ్గలి ఎస్సై బాల నరసింహులు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దేశ రక్షణలో అమరులైన పోలీసులను స్మరించుకోవాలని ఆయన తెలియజేశారు.దేశ రక్షణ కొరకు పోలీసుల విధులు,త్యాగాల గురించి విద్యార్థులకు ఆయన వివరించారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని ఆయన విద్యార్థులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజా రాణి, ఉపాధ్యాయునీలు మాధవి,స్వప్న, విద్యార్థినీలు,తుగ్గలి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యులర్ కార్మికులకు తక్షణమే యూనిఫామ్ సబ్బులు, నూనె అందించాలని కమిషనర్ వినతి:ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)




**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో మునిసిపల్ పరిధిలో పని చేస్తున్నటువంటి రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్, కొబ్బరినూనె సబ్బులు,చెప్పులు 9 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నటువంటి బట్టల కుట్టు కూలీని ఇవ్వాలని కోరుతూ గురువారం రోజున ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని లిఏఐటీయూసీ తాలూకా తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు, మున్సిపల్ కార్మికుల నాయకులు ఎల్లప్ప, శివకృష్ణ తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న రెగ్యులర్ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి రావాల్సిన వంటి వస్తువులను మరియు పనిముట్లను ఇవ్వాలని వారు కోరారు. కార్మికులకు యూనిఫామ్స్ దసరా పండగ ముందు రోజే ఇవ్వడం జరుగుతుందని కానీ ఇప్పటివరకు ఇవ్వకపోవడం చాలా దారుణమని, యూనిఫామ్ కుట్టిన కూలీలు కూడా గత తొమ్మిది సంవత్సరాల నుండి ఇవ్వడంలేదని తక్షణమే కార్మికులకు యూనిఫామ్ తో పాటు సబ్బులు కొబ్బరి నూనె మరియు పనిముట్లు ఇవ్వాలని లేని పక్షంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజయేంద్ర,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్) ఆనంద్, సుందర్ రాజ్, నబి రసూల్, కుమార్, మారెప్ప, భీమన్న గౌడ్, సరస్వతి తదితరులు పాల్గొన్నారుమునిసిపల్ కమిషనర్ స్పందన రెగ్యులర్, కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన యూనిఫామ్, సబ్బులు నూనె, కుట్టిన కూలి జాతర నాటికి కార్మికులకు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# విద్య కాషాయకరణకై ఉద్యమిధాం

**శాస్త్ర విద్యా విధానానికి అమలు చేయాలి**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర మహాసభ అటహాసంగా ప్రారంభమైంది రాష్ట్ర లోని విద్య రంగ సమస్య ల పరిష్కారానికి జరుగుతున్న. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా జాతీయ సలహాదారులు మాడిశెట్టి అరుణ్ కుమార్ గారు ఉపాధ్యక్షులు తాటికొండ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జాతీయ సలహాదారులు మాడిశెట్టి అరుణ్ కుమార్ గారు,యుఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు తాటికొండ రవి గారు మాట్లాడుతూ, ఈ మహాసభల్లో విద్యారంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను చర్చించి, భవిష్యత్ కార్యచరణ రూపకల్పన చేయబోతున్నాము. ఈ మహాసభలకు జిల్లాలోని విద్యార్థినీ, విద్యార్థులు మరియు మేధావులు హాజరవుతారు. మనసంఘం 1984లో ఉస్మానియా యూనివర్సిటీ పోరాటాల గడ్డమీద అధ్యయనం, ఐక్యత, పోరాటం అనే నినాదాలతో ఉద్యమిస్తుంది. దేశంలో అందరికీ సమానమైన విద్యావకాశాలు కల్పించాలని, విద్యారంగా భివృద్ధికై నాటి నుండి నేటి వరకు కృషి చేస్తూవస్తుంది.దేశంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చినతర్వాత విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు చేస్తూ వస్తుంది. అందులో భాగంగానే ఇప్పుడున్న విద్యావిధానాన్ని పక్కనపెట్టి నూతన విద్యావిధానాన్ని తీసుకువస్తూ విద్యార్థులలో మేధావులలో గందరగోళాన్ని సృష్టిస్తూ వస్తుంది. విద్యారంగం పై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నాయి. చట్టం ప్రకారం విద్యకు కేటాయించాల్సిన బడ్జెట్ను కేటాయించకుండా నీరు కారుస్తున్నారు. కొఠారి కమీషన్ ప్రకార కేంద్ర బడ్జెట్లో 20శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30%, స్థూలజాతి ఉత్పత్తిలో 6శాతం నిధులు కేటాయించాలని ఉన్నప్పటికీ దీన్ని అమం చేయడంలో పూర్తిగా విరుద్ధంగా పరిపాలన కొనసాగుతూ వస్తున్నాయి. మరోవైపు విద్య కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణవైపు వేగవంతం. మార్పులు వస్తున్న పాలకులువాటిని ప్రోత్సహిస్తున్నారు. తప్ప ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రోత్సహించే పరిస్థితి లేదు. కార్పొరేట్ విదా వ్యవస్థలో కోట్ల రూపాయలు విద్యార్థులతో వ్యాపారాలు చేస్తున్న చూస్తూ ఊరుకుంటున్నారు. తప్ప పట్టించుకునే పరిస్థితి లేదు. ఇలా అనేక సమస్యలపై సమరశీల ఉద్యమాలను నిర్వహిస్తూ విద్యార్థుల గొంతుకగా యూఎస్ఎఫ్ విద్యార్థి సంఘం పోరాడుతూ వస్తు మరిన్ని పోరాటాలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు రాష్ట్ర మహాసభలను కర్నూల్ జిల్లా కేంద్రంగా నిర్వహించడం జరుగుతుంది.
ఈ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగ సమస్యలను పూర్తిగా తప్పించుకోవడంలేదని తప్పుపట్టారు. వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ చేయాలని ఆలోచన సరికాదని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు మౌలిక సదుపాయాలు కల్పించకుండా, ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పాలని ఆలోచన చేయడం వల్ల లేదా విద్యార్థులకు నష్టం చేకూరి ఆలోచనలు చేస్తున్న ప్రభుత్వం నిర్వహించాలని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయడంలో చిన్నచూపు చూస్తుందని అన్నారు. సుమారుగా 5600 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను ఇతర పథకాలకు మళ్లించడం సరికాదని హెచ్చరించారు.విద్యారంగాభివృద్ధికై జరిగే యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మద్దిరెడ్డి వెంకట్ రెడ్డి ఏ ఐ సి టి యు రాష్ట్ర నాయకులు వల్లెపూల లక్ష్మీనారాయణ యు వై ఎఫ్ ఐ రాష్ట్ర కన్వీనర్ కాసాని గణేష్ బాబు ఎం సి పి ఐ కృష్ణ జిల్లా నాయకులు బసవయ్య గారు గుంటూరు జిల్లా కార్యదర్శి జాన్ బాబు అనంతపూర్ కార్యదర్శి హరి సత్యసాయి జిల్లా కార్యదర్శి పవన్ కర్నూలు జిల్లా కార్యదర్శి ఆర్యన్, అధ్యక్షులు సందీప్ రాష్ట్ర నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రూ 2400 మొక్కజొన్న పంట కొనుగోలు చేయాలి...... బిజెపి ఎంపీటీసీ భగవాన్

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన రూ 2400 లతో మొక్కజొన్న పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రుద్రవరం మండలం లోని కోటకొండ ఎంపీటీసీ భగవాన్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మండలంలోని కోటకొండ గ్రామ సమీపంలో రైతులు రోడ్లపై ఆరబెట్టిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో మొక్క జొన్న రైతులు అధికంగా నంద్యాల జిల్లాలో పండిస్తారు. వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.
మొక్క జొన్న ఇతనల్ హైడ్రోజన్ కు మద్యం తయారీకి చేపలకు కోళ్ల ఫోరమ్ కి ఎక్కువగా వాడతారన్నారు. అందువల్ల మొక్కజొన్న పంటకు మంచి గిరాకీ ఉంటుందన్నారు.
ఇక్కడ దళారులు వర్షాలకు మొక్కజొన్న కు ఫంగస్ మరియు మొలకెత్తినై అని మరి తక్కువకు అడుగుతున్నారు.
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ 2400 తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పటు చేసి పంటను కొనుగోలు చేయాలన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## మండల కేంద్రమైన తుగ్గలిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపి వేయాలి.**

**వైయస్సార్సీపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాసరెడ్డి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన తుగ్గలిలో గురువారం రోజున వైఎస్సార్సీపీ నాయకులు నిర్వహించారు. వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాసరెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి,మోహన్ రెడ్డి లు గ్రామ ప్రజల ద్వారా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన ప్రజల ఆరోగ్యం కు భద్రత లేకుండా పోతుందని వారు తెలియజేశారు.మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపడం ద్వారా పేద మరియు మధ్య తరగతి విద్యార్థులకు మరియు ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని వారు తెలియజేశారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే పెద్ద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని,ఫీజుల భరించలేక పేద ప్రజలకు భారమవుతుందని,నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో లేకుండా పోతుందని,ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని వారు ప్రజలకు తెలియజేసి ప్రజల నుండి సంతకాలను సేకరించారు. కోటి సంతకాల కరపత్రాలను సేకరించి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కు అందజేసి,మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిలిపివేసే విధంగా చర్యలు చేపడతారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి ఎంపిటిసి రాజు,మాజీ సర్పంచులు దేవరాజు,పురుషోత్తం, మామిళ్ళకుంట సత్యప్ప,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,తుగ్గలి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సహాయ,పునరావాసం తక్షణ కర్తవ్యం కావాలి !

మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. వాగులు, వంకలు చెరువులు ఏరులయ్యాయి. వేల ఎకరాల్లో పంటలు మునిగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరి, పత్తి, మక్కజోన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షం వచ్చినా వరదలు వచ్చినా, తుఫాన్లు వచ్చినా తొలుత నష్టపోయేది మాత్రం రైతన్నలే. ఇరు తెలుగు రాష్ట్రాల్లో రైతులు భారీగా నష్టపోయారు. పంటలు నీటమునిగాయి. వరిచేలు నీట మునిగింది. కొన్నిచోట్ల ఆరపోసిన ధాన్యం కొట్టుకు పోయింది. కోతదశకు వచ్చిన పంట నేలకొరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేల ఎకరాల వరకూ వరి పంటకు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు గుర్తించారు. నేలకు ఒరిగిన పంటను పైకి లేపి కట్టలుగా కట్టాలని అధికారులు సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో పంట నేలవాలడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. అరటి పంటలు సైతం దెబ్బతిన్నాయి. ఇప్పుడు ప్రభుత్వాలు తొలుత ఆదుకోవాల్సింది రైతన్నలనే. నివేదికలతో ఆలస్యం చేయకుండా రైతులను తొలుత ఆదుకోవాలి. నీరు చేరడంతో నానిన పంటలను కొనుగోలు చేయాలి. మునిగిన పంటలకు వెంటనే పరిహారం చెల్లిచాలి. దెబ్బతిన్న రోడ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చాలి. అతిభారీ వర్షాలతో వాగులు,వంకలు ఉగ్రరూపం తో ప్రవహిస్తున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో, పాతాళగంగ దారిలో కొండచరియలు విరిగిపడ్డాయి. నల్లమలలోనూ చెరువులు, కుంటలు నీటితో నిండిపోయాయి. చెరువులు నిండుకుండల్లా తయారయ్యాయి. వందల గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో తీరం దాటిన మొంథా తీవ్ర తుపాను.. అతిభారీ వర్షాలు, బలమైన గాలులతో ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్ని ముంచేసింది. ఇటు తెలంగానలో ఖమ్మం, వరంగల్, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాలను ముంచెత్తింది. ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోనూ భారీవర్షాలతో వాగులు పొంగి ప్రవహించడంతో జనజీవనం అతలాకుతలం అయ్యింది. సముద్రం 20–30 మీటర్లు ముందు కొచ్చింది. వందల గ్రామాల్లో విద్యుత్తు స్తంభాలు నేలవాలడంతో సరఫరా స్తంభించింది. ప్రభుత్వ చర్యలతో చాలాచోట్ల పునరుద్ధరించారు. సాధారణ స్థితికి రావడానికి మరికొంత కాలం పట్టవచ్చు. తీరప్రాంత మండలాల్లో గాలుల దెబ్బకు చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. కొన్నిచోట్ల ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్నాయి. గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కోల్కతా–చెన్నై జాతీయరహదారిపై రాకపోకలు నిలిచాయి. ముందే ముప్పును గుర్తించి చాలామందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. నంద్యాల పట్టణం మధ్యలో ప్రవహించే కుందూనది, మద్దిలేరు, చామకాలువ కూడా ఉప్పొంగడంతో పలు ప్రాంతాలు జలమయ మయ్యాయి. శ్రీశైలం–హైదరాబాద్ మార్గంలో సున్నిపెంట దాటిన తర్వాత కొండ చరియలు విరిగిపడ్డాయి. పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో అంధకారం నెలకొంది. భారీ వృక్షాలు నేలకూలి రహదారులకు అడ్డంగా పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. భారీ వర్షాలకు జలాశయంలో పెద్దఎత్తున నీరు చేరడంతో విజయనగరం జిల్లా పరిధిలోని తాటిపూడి రిజర్వాయరు గేట్లు ఎత్తేశారు. ఆ నీటి ఉద్ధృతికి విశాఖ జిల్లా భీమిలి మండలంలోని గోస్తనీ నది పరీవాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. గత వారం రోజుల పాటు ప్రజలను గజగజలాడించిన మొంథా తుఫాను ప్రభావం ఉపశమించడంతో, ప్రమాదం నుండి బయట పడ్డామని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసాయి. తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లో భారీగా వర్షాలు అతలాకుతలం చేశాయి. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. భారీ వరదలతో రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. పలు ప్రాంతాలను వరదనీరు ముంచెత్తింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# రెండు రోజుల్లో నివేదికలు సిద్ధం చేయండి.

నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్



రెండు రోజుల లో పంట నష్ట అంచనాల నివేదికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారుల నుండి ఆదేశాలు జారీ అయినట్లు విశ్వసనీయ సమాచారం. అందులో భాగంగానే మహానంది మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి మహానంది మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. క్రింది స్థాయి సిబ్బంది క్షేత్ర పరిశీలనకు వెళ్లాలని ఆదేశించారు. కానీ వారికి కొన్ని అడ్డంకులు కొన్ని చోటు చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. వరి ,మొక్కజొన్న ఇతర పంటలు నీటిలో మునిగి ఉండడంతో పాటు కింది స్థాయి సిబ్బంది వెళ్లి పరిశీలన చేయడానికి కూడా నీటి ప్రవాహ ఉధృతి ఇంకా పంట పొలాల్లో కొనసాగుతూ ఉండడంతో కష్టతరంగా మారినట్లు సమాచారం. వాగులు వంకల్లో నీటి ప్రవాహం తగ్గితే పంట పొలాల్లో కూడా నీరు తగ్గే అవకాశం ఉన్న కొన్ని పొలాల్లో కొన్ని రోజులపాటు అలాగే నీరు నిలువ ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా నివేదికలు సిద్ధం చేయాలని రెండు రోజుల లోపల ఉన్నత స్థాయి అధికారులకు నివేదికలు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తుంది. ఆ దిశగా అధికారులు మరియు సిబ్బంది క్షేత్రస్థాయిలో నిమగ్నమయ్యారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక యాప్ ను సిద్ధం చేసి వాటి ద్వారా పంట దెబ్బతిన్న ప్రాంతాలను ఫోటోలు తీసి సందేశాలు పంపాలని ఆదేశాల్లో పేర్కొన్నట్లు సమాచారం. క్రింది స్థాయిలో పరిశీలన, పర్యవేక్షణ, నివేదికల అనంతరం మండల స్థాయి, డివిజన్ మరియు జిల్లా స్థాయి అధికారులు పునః పరిశీలించే అవకాశం తెలుస్తుంది. పరిశీలన అనంతరం లోటుపాట్లను సవరించి పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయ సహకారాలు అందే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ : మందాల శివారెడ్డి.

ఉదయం న్యూస్ శిరివెళ్ల



శిరివెళ్ల (వీరారెడ్డి పల్లె) :- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆదేశాల మేరకు శిరివెళ్ల మండలం వీరారెడ్డి పల్లి గ్రామపంచాయతీలో కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ మందాల రాధిక శివారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా కొనసాగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వీరారెడ్డిపల్లి గ్రామంలోని పలువురు వైయస్ఆర్సీపీ శ్రేణులు ఇంటింటా పర్యటించి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించినట్లు మందాల శివారెడ్డి తెలిపారు. ఈ ఉద్యమానికి మెడికల్ మరియు ఐటీ విద్యార్థులు ఉద్యోగుల రైతులు సామాన్య ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు.వీరారెడ్డి పల్లె గ్రామంలో గురువారం ఉదయం నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని సంతకాలు చేసిన అనంతరం కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ సందర్భంగా మందాల శివారెడ్డి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి నవంబర్ 22వ తేదీ వరకూ కోటి సంతకాల సేకరణ చేపట్టాలని పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పిలుపు మేరకువిద్యార్థులు ఉద్యోగులు నిరుద్యోగుల నుండే కాకుండా ప్రజల నుంచి సైతం సంతకాలు సేకరించినట్లు మందాల తెలియజేశారు. ఈ సంతకాల సేకరణకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ శిబిరంలో సంతకాలు చేస్తున్నారని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని మందాల శివారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు ప్రముఖులు రైతులు నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం సందర్బంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం:

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్



జిల్లా కేంద్రంతో పాటుగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించే రన్ ఫర్ యూనీటి కార్యక్రమనికి సంబంధించిన పోస్టర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ.

భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నేడు ఉదయం 7:00 గంటలకు జిల్లాలో కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు మరియు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రన్ ఫర్ యూనిటీ, కార్యక్రమంలో భాగంగా రన్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ రన్ లో ప్రజలు,విద్యార్థులు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఐక్యత,జాతీయ సమైక్యత స్ఫూర్తిని చాటాలని ఆయన కోరారు.

జిల్లా కేంద్రంలో నిర్బహించే రన్ వివరాలు:

అంబెద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు.



## వనపర్తి సాయుధ దళ పోలీసు కార్యాలయంలో వార్షిక ఆయుధాల తనిఖీ నిర్వహించిన తనిఖీ బృందం:

ఉదయం న్యూస్ వనపర్తి.

డిజిపి కార్యాలయం బృందం ఆధ్వర్యంలో సమగ్ర పరిశీలనఆయుధాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన తనిఖీ బృందం ఆయుధాల సంరక్షణ ప్రతి పోలీసు బాధ్యత ఎస్పీఆయుధాల భద్రత, శిక్షణ, నిర్వహణలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి జిల్లా ఎస్పీరావుల గిరిధర్, ఐపీఎస్.ఆయుధాల తనిఖీ చట్టం ప్రకారం, వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం రోజు హైదరాబాద్ డిజిపి కార్యాలయం నుండి వచ్చిన డీఎస్పీ, శ్రీనివాసులు ఆయుధాల తనిఖీ బృందం వనపర్తి జిల్లా సాయుధ దళ పోలీసు కార్యాలయంలోని ఆయుధాలను సమగ్రంగా తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా ఆయుధాల సంరక్షణ, రికార్డుల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, ఆయుధాల వినియోగ విధానాలను బృందం క్షుణ్ణంగా పరిశీలించి, డీఎస్పీ, శ్రీనివాసులు ఆయుధాల వివరాలు, రికార్డులు, భద్రతా చర్యలపై తనిఖీ వివరణ ఎస్పీ కి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...."ఆయుధాల భద్రత పట్ల ప్రతి సిబ్బంది అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. ఆయుధాల సంరక్షణ, వినియోగం విషయంలో చట్టపరమైన నిబంధనలు, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి. ప్రతి సిబ్బంది తన విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాభావంతో వ్యవహరించటం ద్వారా మాత్రమే పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరుగుతుంది. సాయుధ దళం అనేది పోలీసులు వ్యవస్థకు బలమైన వెన్నెముక లాంటిది. క్రమశిక్షణ, ఏకత్వం, మరియు సమగ్రతతో విధులు నిర్వర్తించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం, భద్రతా భావం మరింత బలపడుతుంది. ఆయుధాల వినియోగంపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సిబ్బంది ప్రావీణ్యం, పనితీరు మరింత మెరుగవుతాయని తెలిపారు."తనిఖీ బృందం అధికారులు వనపర్తి సాయుధ దళ పోలీసుల పనితీరు, ఆయుధాల సంరక్షణ విధానాలపై సంతృప్తి వ్యక్తం చేయడం గర్వకారణం. ఈ స్థాయి క్రమశిక్షణ, నిబద్ధత కొనసాగాలని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి,ఆయుధాల తనిఖీ బృందం అధికారి, ఏ ఆర్ డిఎస్పీ, శ్రీనివాసులు, వనపర్తి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్,తనిఖీ బృందం సిబ్బంది, ఏ ఆర్ ఎస్సై,రహమాన్, హెడ్ కానిస్టేబుళ్లు, వెంకట అప్పారావు,అరవింద్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు ప్రతీకగా "రన్ ఫర్ యూనిటీ 2K రన్" కార్యక్రమం జిల్లా ఎస్పీ: రావుల గిరిధర్, ఐపీఎస్.,

ఉదయం న్యూస్ వనపర్తి



సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా అందరం ఏకతా పథంలో కలుద్దాం. రన్ ఫర్ యూనిటీ 2%ఖ% రన్" ఉదయం 7:00 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి ఎకో పార్క్ వరకు యువత, ప్రజలు, అధికారులు, సామజిక వేత్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేద్దాం జిల్లా ఎస్పీ జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్న రన్ ఫర్ యూనిటీ -2%ు% రన్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆలోచనలను స్మరించుకుంటూ, దేశ ఐక్యతకు ప్రతీకగా ప్రతి ఒక్కరూ "రన్ ఫర్ యూనిటీ 2%ఖ% రన్" లో పాల్గొని జాతీయ ఐక్యతకు అంకితభావాన్ని చాటాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్., అన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 21 నుండి 31వ తేదీ వరకు వనపర్తి జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి జాతీయ ఐక్యత దినోత్సవం (అక్టోబర్ 31 %ర్% ) ను పురస్కరించుకొని సర్దార్ వల్లభయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ 2%ఖ% రన్" ఉదయం 7:00 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి ఎకో పార్క్ వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో యువత, ప్రజా ప్రతినిధులు సామాజికవేత్తలు, కవులు కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు వివిధశాఖల అధికారులు, సిబ్బంది ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని జిల్లా ఎస్పీ కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. "దేశ ఏకత, సమైక్యతకు ప్రతీకైన సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఐక్యతకు ప్రతీకగా 'రన్ ఫర్ యూనిటీ' లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, కవులు, కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు, ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది మరియు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

# 500 ఏళ్ళ క్రితం జరిగిన అద్భుత సంఘటన -




నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్

పాణ్యం మండలం సుబ్బరాయుడు కొత్తూరు భిన్నమైన ఆచారాన్ని పాటిస్తోంది. ఆదివారం అందరికీ సెలవు. ఆ పల్లెకూ సెలవే.కానీమిగిలినవారికంటే కాస్త ఎక్కువ సెలవు. ఆదివారం మాంసాహారం ముట్టకపోవడం, అంత్యక్రియలు నిర్వహించకపోవడం ఈ పల్లెలో అనాదిగా వస్తున్న ఆచారం. మిగిలిన రోజుల్లో మాంసాహారం తినాలన్నా.. ఆ ఊరిలో దొరకదు. ఆరు కిలోమీటర్లు వెళ్లి తెచ్చుకోవాల్సిందే. ఆసక్తి కలిగించే ఈ ఆచారం వెనుక సుబ్రహ్మణ్య స్వామి ఆలయ స్థల పురాణ నేపథ్యం ఉంది.ఏమిటా కథ అంటే 500 ఏళ్ళ క్రితం కొత్తూరు గ్రామానికి చెందిన బీరం చెన్నారెడ్డి అనే రైతు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. గట్టెక్కే మార్గం చూపాలని ఓ బ్రాహ్మణుడిని ఆశ్రయిం చాడు. మాఘ శుద్ధ షష్ఠి రోజున పొలం దున్నితే కష్టాలు తొలగుతాయని బ్రాహ్మణుడు సూచించాడు. దీంతో చెన్నారెడ్డి కాడెద్దులను నాగలికి కట్టి పొలం దున్నడం ప్రారంభిస్తాడు. చఆ సమయంలో నాగలికి ఉన్నట్లుండి భూమిలో ఏదో అడ్డుతగులుతుంది. ఆ క్షణంలోనే ఆకాశంలో 12 తలల నాగుపాము రూపం ప్రత్యక్షమౌతుంది. ఆ తేజస్సుకు రైతు కంటిచూపు కోల్పోతాడు.కాసేపటికి చుట్టు పక్కల రైతులు వచ్చి నాగలిని వెనక్కులాగి చూస్తారు. చఅక్కడ 12 శిరస్సుల నాగేంద్రుడి విగ్రహం బయట పడుతుంది. చఒక బాలుడు ప్రత్యక్షమై తానుసుబ్బరాయుడినని(సుబ్రహ్మణ్యేశ్వస్వామి), మూడు రోజుల పాటు తనకు క్షీరాభిషేకం చేస్తే చెన్నారెడ్డికి చూపు వస్తుందని చెబుతాడు. చఅలా పూజలు చేయగానే చెన్నారెడ్డికి కంటిచూపు వస్తుంది. చదీంతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి గుడి కట్టాలని గ్రామస్థులు నిర్ణయించుకుంటారు. స్వామివారిని వేడుకుంటారు. 'చరాత్రి రోకలిపోటు తరువాత మొద లుపెట్టి.. తెల్లవారు జామున కోడి కూతకు ముందే గుడి నిర్మాణం పూర్తి చేయాలి' అని స్వామి సెలవిస్తాడు. చలేదంటే ఏడుగురు బలి అవుతారని హెచ్చరి స్తాడు. స్వామివారి స్వయంభు విగ్రహాన్ని నేలపైనే పెట్టి గుడి నిర్మాణం ప్రారంభిస్తారు. చకోడి కూతలోగా ప్రహరీ మాత్రమే పూర్తవుతుంది. చపైకప్పులేని ఆలయం సిద్ధమౌతుంది. అప్పటిదాకా ఆ గ్రామం పేరు కొత్తూరు కాగా.. స్వామి వెలసిన తరువాత సుబ్బరాయుడు కొత్తూరుగా మారింది. ఇదీ స్థల పురాణం.ఆదివారం సెలవెందుకు.

సుబ్రహ్మణ్య స్వామికి ప్రీతిపాత్రమైన రోజు ఆదివారం. ఎస్ కొత్తూరు గ్రామానికి ప్రతి ఆదివారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వస్తారు. కేవలం ఆదివారం రోజే 6 నుంచి 8 వేల మంది భక్తులు స్వామిని సందర్శిస్తారు. ఆ ఒక్కరోజే సుమారు మూడు వందల అభిషేకాలు జరుగుతాయి. చస్వామిని పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. తమను చల్లాగా చూస్తున్న స్వామి కోసం ఆదివారం ఆచారాన్ని ఆలయం నిర్మించిన సమయంలోనే ప్రారంభించారు గ్రామస్థులు. ఆదివారం వస్తే మాంసాహారం వండరు, తినరు. గ్రామంలో మాంసాహార దుకాణాలు లేవు. మామూలు రోజుల్లో కావాలన్నా.. గ్రామానికి 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న నందివర్గం వెళ్లి తెచ్చుకోవాల్సిందే. చఇక పండుగ మరుసటి రోజున మాంసాహారంతో కర్రిపండుగ నిర్వహించడం సాధారణం. చఆ పండుగ ఆదివారం వస్తే.. సోమవారానికి వాయిదా పడుతుంది.ఆ మూడు మాసాల్లోనూ అంతే.ఏడాది పొడవునా ఆదివారాలతోపాటు కార్తీకం, మాఘం, శ్రావణ మాసాల్లో గ్రామస్థులు మాంసాహారం ముట్టరు. ఈ కట్టుబాటును ఎవ్వరూ మీరింది లేదు. ఆదివారాలతో కలిపి ఇలా ఏడాదిలో సుమారు నాలుగు నెలల పాటు మాంసా హారానికి దూరంగా ఉంటూ గ్రామస్థులు స్వామిపై తమకున్న భక్తిని చాటుకుం టున్నారు. ప్రతి ఆదివారం వేలాదిగా వచ్చే భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారు.అంత్యక్రియలకూ సెలవ కొత్తూరులో 220 కుటుంబాలు ఉన్నాయి. జనాభా సుమారు 900.

# జూబ్లిహిల్స్ ఉపఎన్నికల ప్రచారములో దూసుకెళ్తున్న వనపర్తి శ్రేణులు.



ఉదయం న్యూస్ వనపర్తి.

మాగంటి.సునీత గెలుపుకోసం శ్రమిస్తున్న శ్రేణులు.నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో రహ్మత్ నగర్ డివిజన్లో 152బూతు నుండి 160బూతు ఇంచార్జీలుగా ఉంటూ స్థానిక నాయకుల సమన్వయం చేస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు.

23నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను గుర్తుచేస్తూ ఆరు గ్యారంటీలు అయిన మహిళలకు 2500,ఆసరా పింఛన్లు 4000,ఆటో కార్మికులకు 15000,కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు రైతులకు రైతు భరోసా,రుణ మాఫీ,వంటి పథకాలు ఇవ్వకుండా హరిగోస పెడుతున్నారని వివరించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత మంచినీళ్ళు,కరెంట్ రావడం లేదని రోడ్లు అధ్వానంగా తయారు అయినాయని మళ్ళీ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కె.సి.ఆర్ ని గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని మాగంటి.సునీత గెలుపు ఖాయం అని శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు. మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాజీ మార్కెట్ ఛైర్మెన్ లక్ష్మారెడ్డి,మాజీ జెడ్.పి.టి.సి బోర్ల.భీమయ్య,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, ధర్మా నాయక్,మండల యువత అధ్యక్షులు చిట్యాల.రాము,పాతపల్లి.గోవిందు,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి,బొల్లారం.నారాయణ,మాజీ సర్పంచ్ రాధాకృష్ణ,లోకేష్,శంకర్ నాయక్,కృష్ణ నాయక్,జయరాములు,గోవిందు నాయక్,గోపి,బాలరాజు తదితరులు పాల్గొంటున్నారు.

# నంద్యాల పట్టణ కేంద్ర వరద ప్రభావిత ప్రాంతాలలో ఆకస్మికంగా పర్యటించిన జిల్లా ఎస్పీ



నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్

నంద్యాల జిల్లాలో 'మొంథా' తుఫాన్ ప్రభావం వలన జిల్లాలోని వాగులు కాలువలు నదులు పొంగి పరవహిస్తున్న నేపథ్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ జిల్లా పోలీసు అధికారులను సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు నిన్నటి దినం రాత్రి నంద్యాల పట్టణ కేంద్రంలోని హరిజనవాడ వై జంక్షన్, ప్రధమనంది, విశ్వనగర్, సలీం నగర్, పద్మావతి నగర్ మొదలగు

ప్రాంతాలలో పర్యటించి పోలీస్ అధికారులను వరద పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం కలగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు వరద వలన కలగు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని ఆదేశించడం జరిగింది.

## నవగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి

ఉదయం న్యూస్ దొర్నిపాడు



దొర్నిపాడు మండలం అర్జునాపురం గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి శివాలయం మరియు శ్రీ ఆంజనేయస్వామి నవగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తదనంతరం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకుడు నర్సిరెడ్డి ఆహ్వానం మేరకు విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కేంద్ర హోం మంత్రి అమిత్ షా జాయింట్ సెక్రటరీ తో కడప డీసీసి బ్యాంక్ చైర్మన్ మంచూరు

బద్వేలు ఉదయం ప్రతినిధి



కేంద్ర హోంశాఖ సహకార శాఖ అమిత్ షా జాయింట్ సెక్రటరీ సిద్ధార్థ్ జైన్ కడప డీసీసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని తన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలసిన సిద్ధార్థ్ జైన్. అనంతరం సిద్ధార్థ్ జైన్ ని పూల బోకె శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంచూరు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు

# హుస్నాబాద్ నియోజకవర్గంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్



కోహెడ మండలం బస్వాపూర్ పోరెడ్డిపల్లి లో వరద ఉధృతికి తెగిపోయిన రోడ్లను పరిశీలించారు. కొట్టుకుపోయిన కల్వర్టులను పరిశీలించారు.

బస్వాపూర్ అక్కెనపల్లి మధ్య వెళ్ళే బ్రిడ్జి వద్ద మోయ తుమ్మెద వాగు పరిశీలించారు.రోడ్ల పై ఆరబోసిన వడ్లు వరద కు మొత్తం కొట్టుక పోయిన ప్రాంతాలను పరిశీలించారు.వరదలతో ముంపులోనే ఉన్న దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. ఆవేదన చెందుతున్న రైతులతో మాట్లాడారు.నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.దెబ్బతిన్న రోడ్లను, కల్వర్టులను,దెబ్బతిన్న పంటలను అధికారులు మొత్తం రికార్డు చేయాలని ఆదేశించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉంది పూర్తిగా జలమయం అయింది. కరీంనగర్,సిద్దిపేట,హనుమ కొండ జిల్లాల పరిధిలో ఉన్న హుస్నాబాద్ పరిధిలో పూర్తిగా నష్టం జరిగింది.రైతాంగం పూర్తిగా నష్టపోయిందివేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతింది. కొట్టుకుపోయిందిరోడ్లు మొత్తం దెబ్బతిన్నాయి. ముఖ్యమంత్రి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.హుస్నాబాద్ లో పర్యటించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశాం.

రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుందికేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలి ఇక్కడ పర్యటించాలి.కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని ప్రభుత్వం బాధ్యత గా రైతులను ఆదుకుంటాంనియోజకవర్గం లో ముగ్గురికి ప్రాణ నష్టం జరిగింది

చరిత్రలో ఇక్కడ ఇంత వర్షం ఎక్కడ పడలేదని చెబుతున్నారు.వరదలు వచ్చినప్పుడు అధికారులు ప్రజల మధ్యే ఉండి నష్టపోయిన పంటలను అంచనా వేయాలని భారీ వరదలకు జరిగిన నష్టాన్ని మొత్తం రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించాం.

# బద్వేల్ పెద్ద చెరువును పరిశీలించిన కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ పట్టణంలోని పెద్ద చెరువును కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం పెరగడంతో, సేఫ్టీ బండ్ పరిస్థితులు నీరు ప్రవహించే మార్గాలు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది కలెక్టర్‌కు వివరాలు అందజేశారు. ప్రజల భద్రత కోసం అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.చివరిగా, చెరువు పరిసరాల్లో శుభ్రత, చెత్త తొలగింపు మరియు వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట బద్వేల్ ఆర్డిఓ చంద్ర మోహన్ బద్వేల్ ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు గోపవరం తాసిల్దార్ త్రిభువన్ రెడ్డి ఇరిగేషన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

.

# రైతులకు టార్పాలిన్లు కచ్చితంగా అందజేయాలి!

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్



అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కచ్చితంగా టార్పాలిన్లు అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంఛార్జి కలెక్టర్ గురువారం పరిశీలించారు.

ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, వడ్ల తేమ శాతం పరిశీలించి, రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో రైతులు వరి కోతలు మరో రెండు రోజులు వాయిదా వేసుకోవాలని కోరారు.

వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత ధాన్యం ఆరబెట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు అన్ లోడ్ చేసుకునేలా చూడాలని, సన్నరకం వడ్లను కూడా తీసుకునేలా అన్ని చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రైతులు ఆందోళన చెందవద్దని కోరారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై తిమ్మారెడ్డి ను కలిసిన మండల టిడిపి సీనియర్ నాయకులు

నందవరం (ఉదయం న్యూస్)




మండల పరిధిలో ఎస్సై తిమ్మారెడ్డిను టిడిపి సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా తో సన్మానం చేయడం జరిగింది ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి సహకరించాలని తెలియజేశారు మండలంలో ప్రజలందరికీ ఎప్పటికీ అందుబాటులో ఉంటానని ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే పోలీస్ స్టేషన్ దగ్గరకు వచ్చినటువంటి ఫిరాదులు సమస్యలు పరిష్కరిస్తానని మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా కృషి చేస్తామని అదేవిధంగా ప్రజలందరికీ పోలీస్ వారు సహకరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ దేశాయ్ మాధవస్వామి, ముగతి, ఈరన్న గౌడ్, రైస్ మిల్ నారాయణరెడ్డి , ఇబ్రహీంపురం శంకరమ్మ జోలపురం దేవేందర్ రెడ్డి , చిన్న కొత్తిలి బ్రహ్మేంద్ర రెడ్డి, నాగలదిన్నె షరీఫ్, ఉరుకుంద, లచ్చప్ప టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్**

**మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా చర్యలు**

**ఆపదలో ఉన్న వారిని మానవత్వంతో ఆదుకోవాలి**

**అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు**

నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్



వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు రెవెన్యూ, వ్యవసాయ, ఉన్నత విద్యా, తదితర శాఖల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణ అమలుపై సంబంధిత కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రామునాయక్ మట్లాడుతూ..జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిదిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైతే మత్తు పదార్థాలు లభ్యమవుతున్నాయో ఆయా ప్రదేశాలను గుర్తించి పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అన్ని విద్యాసంస్థలు కళాశాలల్లో విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు నియంత్రణపై సంపూర్ణ అవగాహన కల్పించాలని కళాశాలల యాజమాన్య కమిటీలకు సూచించారు.

ముఖ్యమైన కూడళ్లలో మాదక ద్రవ్యాల వినియోగ నియంత్రణకు సంబందించి హోర్డింగ్ లను ఏర్పాటు చేసి యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా చూడాలన్నారు.

అడిషనల్ ఎస్పీ యోగేంద్ర బాబు మాట్లాడుతూ.... జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మత్తు పదార్థాల నియంత్రణకు తమ వంతు బాధ్యతగా పనిచేస్తున్నామన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధించి కళాశాలలో పాఠశాలలో ముఖ్యమైన కూడలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకొని తమకు తోచిన సాయం చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లలు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ 31న సమావేశం

మున్సిపల్ కమిషనర్ బి శేషన్న



నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్

నంద్యాల పట్టణ అభివృద్ధి దిశగా మున్సిపాలిటీ కీలక అడుగులు వేయబోతోంది. ఈ నెల 31వ తేదీ (శుక్రవారం) ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించబడనుందని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు.చైర్పర్సన్ మా బున్నీసా అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో మొత్తం 31 అజెండా అంశాలు చర్చకు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ అంశాలలో తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, స్ట్రీట్ లైట్లు, శానిటేషన్, పన్నుల వసూళ్లు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి ప్రజా అవసరాలకు సంబంధించిన కీలక అంశాలు ఉన్నాయని కమిషనర్ వివరించారు. పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు స్పష్టమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్నారు.సమావేశానికి కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు హాజరై పట్టణ అభివృద్ధికి సహకరించాలి అని కమిషనర్ బండి శేషన్న పిలుపునిచ్చారు.సమావేశం సందర్భంగా పలు ప్రజా ప్రయోజన అంశాలపై చర్చ, తీర్మానాలు ఆమోదం పొందే అవకాశం ఉందని మున్సిపల్ వర్గాలు వెల్లడించాయి.

# జిల్లా కలెక్టర్ కె. హైమావతి తో కలిసి హుస్నాబాద్ మార్కెట్ యార్డు ను పరిశీలించిన



హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

భారీ వర్షాలకు మార్కెట్ యార్డు లో ధాన్యం కొట్టుకుపోవడంతో రైతుల ఆవేదన.పై నుండి వచ్చిన వరద తో నీటిలో మునిగిన మార్కెట్ యార్డు లో ఉన్న వరి ధాన్యం ను పరిశీలించారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు మంత్రి హామీ.ప్రస్తుతం మార్కెట్ లో ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

వర్షానికి మార్కెట్లో ఉన్న తన ధాన్యం పూర్తిగా కొట్టుకుపోయిందని కన్నీటి పర్యంతమైన రైతు వీరవ్వ కు తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు అందించారు.ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.మార్కెట్ యార్డు లో ఉన్న మొక్కజొన్న పూర్తిగా కొనుగోలు చేయాలని మార్క్ ఫేడ్ అధికారులతో మాట్లాడారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.

తుఫాన్ కారణంగా ఊహించినంత ఎప్పుడూ ఎరగని విధంగా మూడు జిల్లాల పరిధిలో ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గం లో కురిసింది.వందలాది మెట్రిక్ టన్నుల ధాన్యం కొట్టుకుపోగా,వేలాది మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిపోయింది.

హుస్నాబాద్ నియోజకవర్గంలో దెబ్బతిన్న పంట నష్టంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుక పోయాం.నేడు ముఖ్యమంత్రి హుస్నాబాద్ పరిధిలో ఏరియల్ సర్వే నిర్వహిస్తారు.

ఇక్కడికి కూడా రావాలని చెప్పాం.అధికారులు రైతుల మొత్తం నష్టాన్ని రికార్డ్ చేయాలని ఆదేశాలు జారీ చేశాం.

ముగ్గురు గల్లంతు అయి మృత్యువాత పడ్డారు..వారి డెడ్ బాడీలు దొరకాల్సి ఉంది మా అధికార యంత్రాంగం శ్రమిస్తోంది.

ఎన్డి ఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటాయి.పంట నష్టం ప్రాణ నష్టం పశు నష్టం జరిగింది. ఇది పెను విపత్తుఇది విపత్తు దీనిని జాతీయ విపత్తు గా గుర్తించాలి రాష్ట్రానికి కేంద్రం సహకారం చేయాలి.

గత 40 ఏళ్లలో ఇలాంటి వర్షం ఎప్పుడూ పడలేదు

జాతీయ విపత్తు కింద తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలి.

వ్యవసాయ,రెవెన్యూ, పోలీస్ , అన్ని శాఖలు సమన్వయం చేసుకొని పని చేస్తున్నాయి..రోడ్లు తెగిపోయాయి. కల్వర్టు లు కూలిపోయాయి భారీ నష్టం వాటిల్లింది.ప్రభుత్వం తరుపున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం.ఈ ప్రాంత రైతాంగానికి జరిగిన నష్టాన్ని విడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి వివరించా.మొక్కజొన్న 18 క్వింటాలుకు పరిమితం అయితే 28 క్వింటాలుకు తీసుకోవాలనీ మాట్లాడం

# సీఎం సహాయ నిధి పంపిణీ చేసిన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు ఉదయం ప్రతినిధి



నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పిటల్ ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కొందరికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించమని అభ్యర్థించగా నా అభ్యర్థనను మన్నించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం చేస్తూ పంపించిన 14,77,428 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గారు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# రైతులను ఆదుకోండి... బత్తుల వెంకట ప్రతాపరెడ్డి...



కొలిమిగుండ్ల అక్టోబర్ 30(ఉదయం న్యూస్):

సంజామల మండలం గిద్దలూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గిద్దలూరు, రామభద్రునిపల్లె, మిక్కినేని పల్లె, మంగపల్లి గ్రామాలలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలకు మొక్కజొన్న 500 ఎకరాలు, మిరప 400 ఎకరాలు, ఇంకా కంది మినుము వరి పంటలు దెబ్బ తినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని సంజామల మండల టిడిపి అధ్యక్షుడు బత్తుల వెంకట ప్రతాప్ రెడ్డి గురువారం నాడు తెలిపారు. తుఫాను వల్ల రైతుల పంటలు దెబ్బతిన్నాయని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బత్తుల వెంకట ప్రతాపరెడ్డి అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని ఆయన పేర్కొన్నారు.

# నేడు కొలిమిగుండ్ల మండలంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటన...

కొలిమిగుండ్ల అక్టోబర్ 30:(ఉదయం న్యూస్):



నేడు కొలిమిగుండ్ల మండలంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి గురువారం నాడు తెలిపారు. కొలిమిగుండ్ల మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బెలుము గుహల వద్దకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వస్తున్నారు. కొలిమిగుండ్ల మండలంలో ఉన్న అన్ని గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు వారి సమస్యలను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కి విన్నవించుకోవాలని మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి తెలిపారు.రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.


# మార్కెట్ యార్డ్ నందు ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణం బలి

నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్



నంద్యాల మార్కెట్ యార్డు నందు ట్రాక్టర్ డ్రైవర్ తప్పిదం వల్ల ఒక నిండు ప్రాణం బలైపోయినది. యూటర్న్ తీసుకునేటువంటి ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్త వల్ల అతనికి సరైన సూచనలు ఇవ్వకపోవడం వల్ల ముందుచూపు లేకపోవడం తోఇలాంటి ఘోర ప్రమాదం జరిగిన సంఘటన మన నంద్యాల మార్కెట్ యార్డు నందు ఒక నిండు ప్రాణం ట్రాక్టర్ కిందపడి బలైపోయినది. ఈ వృద్ధుడికి దాదాపు 70 సంవత్సరములు వయసుగలదు. ఇక్కడ ఉండేటువంటి ప్రజలకు చాలా దుర్భరమైన పరిస్థితి చూసి చెల్లించి పోవడం జరిగినది. ఒక నిండు ప్రాణం టైర్ల కింద నలిగిపోవడంతో అందరిని శోకసముద్రంలోకి తీసుకెళ్ళింది.

# షుగర్ లెవల్స్ పెరగకుండా..








క్రిస్మస్ రానే వచ్చింది. క్రిస్టియన్స్‌కి అతి పెద్ద పండుగ అయిన ఈ రోజున చాలా మంది స్వీట్స్ తింటారు. అలాంటప్పుడు షుగర్ ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోండి. క్రిస్మస్, న్యూ ఇయర్‌కి షుగర్ లెవల్స్ పెరగకుండా ఇలా కంట్రోల్ చేసుకోండి.. క్రిస్మస్, న్యూ ఇయర్ బ్యాక్ టూ బ్యాక్ వస్తుంటాయి. ఈ టైమ్‌లో చాలా మంది స్వీట్స్‌తో సెలబ్రేట్ చేసుకుంటారు. అలాంటప్పుడు షుగర్ పెరిగే అవకాశం ఉంది. కాబట్టి, షుగర్ టెస్ట్ చేసుకోవడం ద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలి. షుగర్ ఉన్నవారు తమ ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్త తీసుకోవాలి. డాక్టర్ సూచించిన టైమ్‌కి ట్యాబ్లెట్స్ తీసుకోవడం, ఇన్సులిన్ తీసుకోవాలి. ఆహారం విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలి. అందులో కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

స్వీట్స్ తినే ముందు..
దీంతో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ అవుతాయి. తిన్న వెంటనే షుగర్ లెవల్స్ పెరగవు. అయితే, షుగర్ కంట్రోల్ అవ్వని వారు భోజనానికి ముందు, తర్వాత షుగర్ లెవల్స్‌ని చెక్ చేసుకోవాలి. డైట్‌లో ఏం తినాలి.. వీలైనంత వరకు రెగ్యులర్ డైట్ ఫాలో అవ్వాలి. డైట్‌లో సాధారణ కార్బోహైడ్రేట్స్ తీసుకోండి.
గ్రిల్డ్ చికెన్, చేపలు, కూరగాయలు తీసుకోవచ్చు. సలాడ్ తినొచ్చు. జంక్ ఫుడ్ అవాయిడ్ చేయడం మంచిది. హైడ్రేటెడ్.. అదే విధంగా శరీరానికి సరిపడా నీటిని తీసుకోండి. ఇది డీహైడ్రేషన్ అవ్వకుండా కాపాడుతుంది. తక్కువ కేలరీలను వినియోగిస్తుంది. చక్కెర, ఉప్పుని తగ్గిస్తుంది. శరీరం డీహైడ్రేట్ అయితే గ్లూకోజ్ కంటెంట్ స్పీడ్‌గా మీ బాడీపై ఎఫెక్ట్ చూపిస్తుంది. అందుకే షుగర్ ఉన్నవారికి ఎక్కువగా దాహం ఉంటుంది.
టైమ్‌కి తినడం.. ఫెస్టివల్ సీజన్‌లో సాధారణంగా పనిలో పడి తినరు. కానీ అలా చేయొద్దు. ఇలా భోజనం మానేస్తారు. దీని వల్ల షుగర్ లెవల్స్ మారుతుంటాయి. దీంతో వికారం, విరోచనాలు కూడా అయ్యే అవకాశం ఉంటుంది.

# స్నాక్స్ ఫ్రై చేసిన నూనెని ఇలా క్లీన్ చేయండి..














మనం సాధారణంగా చాలా పదార్థాలని నూనెలో ఫ్రై చేస్తుంటాం. ఈ నూనెని మళ్ళీ వాడాలంటే అందులో కొన్ని మిగిలిన పదార్థాలు అలానే ఉండిపోతాయి. ఈ నూనెని ఎలా క్లీన్ చేయాలో ఇప్పుడు చూద్దాం.
మనం స్నాక్స్ చేసినప్పుడు గిన్నె అడుగు భాగంలో నూనె అలా ఉండిపోతుంది. దీనిని పూర్తిగా క్లీన్ చేయాలంటే కొన్ని ఈజీ టిప్స్ ఉన్నాయి. దీని వల్ల గిన్నెలో మిగిలిన నూనెని క్లీన్ చేయొచ్చు. పైగా అడుగు భాగంలోని నూనెని కూడా పూర్తిగా వాడుకోవచ్చు. అదెలానో ఇప్పుడు చూద్దాం.
కార్న్‌ఫ్లోర్.. ముందుగా కార్న్‌ఫ్లోర్ తీసుకోండి. అందులో కొద్దిగా నీరు కలిపి బజ్జీ పిండిలా చేయాలి. దీనిని మరిగే నూనెలో వేయండి. అప్పుడు అది నూనె అడుగు భాగంలోకి వెళ్ళి పిండి తాలుకూ అవశేషాలను అతుక్కునేలా చేస్తాయి. దీంతో ఈజీగా వాటిని బయటికి తీసేస్తే పదార్థాల తాలుకూ మొత్తం అవశేషాలు వచ్చేసి నూనె క్లీన్ అవుతాయి.
మిగిలిన నూనెలో.. అదే విధంగా ఇప్పుడు క్లీన్ అయిన నూనెని మనం తీసి వాడుకోవచ్చు. ఇప్పుడు అడుగు భాగంలోని నూనె కూడా వేస్ట్ అవ్వొద్దనుకుంటే అందులో ఆమ్లెట్, దోశలు వేయొచ్చు. దీని వల్ల వల్ల నూనె మొత్తం మనం వాడినట్లుగా అవుతుంది.
గిన్నెని క్లీన్ చేయండి.. ఇప్పుడు ఈ గిన్నెల్ని మనం నిమ్మరసం, సబ్బుతో కలిపి క్లీన్ చేస్తే గిన్నె మొత్తం క్లీన్ అవుతుంది. జిడ్డు కూడా ఉండదు.
ఇవి మరువొద్దు.. అయితే, ఒక్కటి గుర్తుపెట్టుకోండి. ఒకసారి వాడిన నూనెని మరోసారి ఉపయోగించకపోవడమే మంచిది. ఈ నూనెని మళ్ళీ మళ్ళీ వాడడం వల్ల ఆరోగ్య సమస్యలొస్తాయి. కాబట్టి ఫ్రై చేసేటప్పుడే తక్కువ పరిమాణంలో ఫ్రై చేయడం, చేయాలి. ఎయిర్ ఫ్రైయర్స్ వాడండి. దీని వల్ల ఎక్కువగా నూనె వేస్ట్ అవ్వొదు. నూనె పదార్థాలు ఎక్కువగా వాడడం వల్ల అధిక బరువు, కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అందుకే, వీలైనంత వరకూ ఈ ఆయిలీ ఫుడ్స్, స్నాక్స్‌కి దూరంగా ఉండడం మంచిది.

# పట్టు చీరలు ఇస్త్రీ చేసేటప్పుడు మర్చిపోవద్దు..










పట్టు చీరలు కట్టుకుంటే ఎంత బావుంటాయో అంతే అందంగా మెంటెయిన్ చేయాలి. ఇందులో భాగంగా వీటిని ఇస్త్రీ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి. ఇస్త్రీచేస్తే బట్టలు కొత్తవాటిలా మెరుస్తాయి. అందుకే పట్టు చీరలు ఎప్పటికీ కొత్తగా కనిపించాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అందులో ఐరన్ కూడా ఒకటి. ఇంట్లోనే ఇస్త్రీ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. దీంతో పట్టు చీరలు ఎప్పటికీ కొత్తవాటిలానే కనిపిస్తాయి.
లేబుల్ చెక్ చేయడం.. ముందుగా పట్టు చీరలు కొనేటప్పుడే వాటి గురించి అడిగి తెలుసుకోండి. ఇస్త్రీ చేయొచ్చో లేదో అడిగండి. లేబుల్ ఉంటే దానిని చెక్ చేయండి. దీంతో చీరలు పాడవ్వకుండా చూడొచ్చు.
కాటన్ క్లాత్.. ఏదైనా పట్టు చీరలు ఐరన్ చేసేటప్పుడు వాటిపై కాటన్ క్లాత్ ఉంచి వాటిపై నుంచి ఐరన్ చేయండి. అప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా చీరలు కూడా చక్కగా ఐరన్ అవుతాయి.
సెట్టింగ్.. అదే విధంగా ఈ చీరల్ని ఐరన్ చేసేటప్పుడు ఐరన్ బాక్స్‌లోని సిల్క్ సెట్టింగ్ చేయాలి. దీని వల్ల చీరలకి తగ్గట్టుగా ఐరన్ చేయొచ్చు. అందుకే అందులోని సిల్క్ సిట్టింగ్ చేయండి.
ముందుగా బార్డర్.. చీరలు ఎప్పుడైనా ముందుగా బార్డర్ నుంచి ఐరన్ చేయాలి. తర్వాత చీరని మధ్యలో ఐరన్ చేయండి. అలా చేయడం వల్ల చీర చక్కగా ముడతలు పోతాయి. అయితే, ఎక్కువసేపు ఒకే దగ్గర పెట్టొద్దు. చీర కొంగుని మడిచి చక్కగా ఇరన్ చేయండి. చీర కొంగులో ఇలాంటి ఎలాంటి ముడతలు లేకుండా ఐరన్ చేయండి. ఐరన్ అయ్యాక.. ఐరన్ చేశాక చీరని మడతపెట్టొద్దు. హ్యాంగర్‌కి పెట్టి వేలాడదీయండి. అంతేకానీ, డ్రాయర్‌లో పెట్టొద్దు. దీంతో ఇలా ముడతలు ఏర్పడతాయి. అదే విధంగా, వీటిని ప్లాస్టిక్ కవర్‌లో పెట్టొద్దు. దీని వల్ల తేమ వస్తుంది. కాబట్టి, అలా పెట్టొద్దు.

# పెయిన్ కిల్లర్స్ వాడే బదులు వీటిని అప్లై చేస్తే నొప్పులు తగ్గుతాయ్..











మనకి కొన్నిసార్లు విపరీతమైన బాడీ పెయిన్స్ ఉంటాయి. అవి తగ్గించేందుకు పెయిన్ కిల్లర్స్ వాడుతుంటారు. వాటి వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి.
పెయిన్ కిల్లర్స్ వాడే బదులు వీటిని అప్లై చేస్తే నొప్పులు తగ్గుతాయ్.. కడుపు నొప్పి, తలనొప్పి ఇతర నొప్పులతో చాలా మంది బాధపడతారు. దీనికి అప్పటికప్పుడు రిలాక్స్ అయ్యేందుకు పెయిన్ కిల్లర్స్ వాడతారు. దీని వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. సైడ్ ఎఫెక్ట్స్ వస్తుంటాయి. అలా కాకుండా నొప్పుల నుండి రిలాక్స్ అవ్వాలంటే కొన్ని మెడిసిన్స్ కాకుండా కొన్నిసహజ పద్ధతులు వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి.
అల్లం, పసుపు.. అల్లంని మెత్తగా చేసి అందులో పసుపు కలిపి అప్లై చేయాలి. దీని వల్ల యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు సహజ నొప్పి నివారణిగా పనిచేస్తాయి. మంటను తగ్గించేందుకు నొప్పిని తగ్గించడంలో ఈ రెండు బాగా పనిచేస్తాయి.
కోల్డ్ కంప్రెస్.. నొప్పి, వాపుని తగ్గించేందుకు కోల్డ్ కంప్రెస్ ఓ సాధారణ, ఎఫెక్టివ్ మార్గం. ఓ ఐస్ క్యూబ్‌ని ఓ క్లాత్‌లో చుట్టి నొప్పిని ఉన్న ప్లేస్‌లో అప్లై చేస్తే రక్త నాళాలు శాంతించి వాపు, బెణుకులు తగ్గుతాయి. దీని వల్ల తీవ్రమైన గాయాలు కూడా తగ్గుతాయి. స్కిన్ ప్రాబ్లమ్ రాకుండా ఉండేందుకు ఒక్కోసారి 15 నుంచి 20 నిమిషాల పాటు ఉంచాలి.
ఆయిల్ మసాజ్.. అరోమాథెరపీ, లావెండర్, పిప్పర్‌మెంట్, యూకలిప్టస్ వంటి ఆయిల్స్‌ని మసాజ్ చేస్తే నొప్పి, ఒత్తిడి తగ్గుతుంది. అందుకోసం మీరు ఇష్టపడే నూనె తీసుకుని నొప్పి ఉన్న చోట మసాజ్ చేయండి. దీనిని వాసన ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల నొప్పి చాలా వరకూ తగ్గుతుంది.
ఆక్యుపంక్చర్.. ఇది చైనీస్ బెస్ట్ ఆక్యుపంక్చర్.. దీని వల్ల నొప్పి తగ్గుతుంది. శరీర నరాలను శాంతపరుస్తుంది. ఇది జీవశక్తిని కూడా ఉంచుతుంది. కొన్ని సూదులలాంటి వస్తువులతో వేళ్ళపై ఒత్తిడితో ఈ పద్ధతులు నొప్పిని ఎఫెక్టివ్‌గా తగ్గిస్తాయి.

# స్పెషల్ దోశ.. చేయడం కూడా ఈజీనే..

కుట్టు కా ఆటా లేదా బుక్వీట్ పిండి ఉపవాస కాలంలో ఎక్కువగా తీసుకునే ఫుడ్. ఇది ఎంతో హెల్దీ అంతే టేస్టీ కూడా.. దీనిని తయారు చేసుకోవడం కూడా అంతే ఈజీ మరి ప్రాసెస్ ఏంటో తెలుసుకోండి. బుక్వీట్ అనేది పండ్ల విత్తనం, ఇది సోరెల్, నాట్వీడ్, ర్హుబర్బ్ లకు సంబంధించినది. నవరాత్రి ఉపవాస సమయంలో ఇది తినొచ్చు. బుక్వీట్లో మొత్తం తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉన్నాయి. ఇవి మన శరీరం యొక్క ప్రోటీన్ యొక్క బిల్డింగ్ బ్లాక్స్. ఇందులో ఫైబర్, యాంటీఆక్సిడెంట్స్, మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటాయి. దీంతో ఆరోగ్యకరమైన వంటకాలు చేసుకోవచ్చు. కుట్టు ఉపవాసం సమయంలో సాధారణ పిండికి సరైన ప్రత్యామ్నాయం, ఎందుకంటే ఇది చాలా మంచిది! కుట్టుతో మీరు ఏమి చేయాలో అని ఆలోచిస్తున్నట్లయితే, అద్భుతంగా దోస చేయొచ్చు. అదే ఎలా చెయ్యాలో ఇక్కడ ఉంది.



దక్షిణ భారత ఆహారంలో దోశ ఆరోగ్యకరమైన, తేలికపాటి, రుచికరమైనది. ఇది అల్పాహారంగా లేక భోజనం బదులు కూడా తీసుకోవచ్చు. సాధారణంగా దోశను మినపపిండి, బియ్యం పిండితో తయారు చేస్తారు. ఉపవాస వ్రతంలో తినే పిండి మరియు పదార్థాల కలయికను ఉపయోగించి దోస పిండిని తయారు చేయొ చ్చు. కుట్టు కా దోస యొక్క ఈ రెసిపీలో, లోపల పెట్టడం కోసం బంగాళాదుంప, రాక్ సాల్ట్‌తో తయారు చేస్తారు. ఈ పిండిలో అర్బి, బుక్వీట్ పిండి, ఎర్ర కారం, పచ్చిమిర్చి మరియు ఉప్పు ఉండటం వల్ల మెత్తగా ఉంటుంది. పిండి ఉడికించి, లోపల వేయిం చిన బంగాళాదుంపతో చేసిన కూరను పెట్టి పాన్ మీద కాలుస్తారు.

తయారీ విధానం: కుట్టు కా దోస కు కావలిసిన పదార్థాలు:
పొటాటో ఫిల్లింగ్ కోసం: ఉడకబెట్టిన మూడు బంగాళాదుంపలు నెయ్యి వేయించడానికి సరిపడా, ఉప్పు రుచికి సరిపడా, అర టీస్పూన్ కారం, అర టీస్పూన్ తరిగిన అల్లం
దోశ కోసం: 5 టేబుల్ స్పూన్ల బుక్వీట్ పిండి కుట్టు, 2 టేబుల్ స్పూన్ల ఉడకబెట్టిన అర్బి (కోలోకాసియా), ఉప్పు రుచికి సరిపడా.. అర టీస్పూన్ అజ్వైన్ (క్యారమ్ సీడ్స్), అర టీస్పూన్ కారం 1 స్పూన్ తరిగిన అల్లం, 1 స్పూన్ తరిగిన పచ్చిమిర్చి, కాచిన నెయ్యి కొంచెం.
పొటాటో ఫిల్లింగ్ తయారీ విధానం: బాణలిలో నెయ్యి వేడి చేసి, బంగాళాదుంపలను చూర్ణం చేసి మిగిలిన పదార్థాలలో కలపాలి. బంగాళదుంప మిశ్రమాన్ని లేత గోధుమ రంగు వచ్చేవరకు కొన్ని నిమిషాలు వేపాలి. వేపిన బంగాళాదుంప మిశ్రమాన్ని బయటకు తీసి పక్కన ఉంచండి.
దోశ తయారీ విధానం: ఒక గిన్నెలో, అర్బిని మాష్ చేసి పిండి మరియు ఉప్పుతో కలపండి. కొంచెం నీరు వేసి బాగా కలపాలి. అజ్వైన్, కారం, అల్లం, పచ్చిమిర్చి వేసి మళ్లీ కలపాలి. పిండి మృదువుగా జాలువారే వరకు నీటిని జోడించి, కలపండి. ఒక ఫ్లాట్ పాన్ వేడి చేసి, దానిపై కొంచెం నెయ్యి వేసి, దోస వెయ్యండి. కొన్ని నిమిషాలు ఉడికించనివండి, అంచులు క్రిస్పీగా రావాలంటే చుట్టూ ఎక్కువ నెయ్యి వెయ్యండి. ఇప్పుడు దోసను తిప్పండి మరియు మరొక వైపు ఉడికించాలి. ఇప్పుడు పైన కొంత పొటాటో ఫిల్లింగ్ కొంచెం వేసి ఉంచండి. తరువాత దోసను మడవండి. పుదీనా మరియు కొబ్బరి పచ్చడితో తింటే చాలా బాగుంటుంది.

# ముల్లంగి ఆకులు పారేస్తున్నారా..?









శీతాకాలంలో ముల్లంగి ఎక్కువగా దొరుకుతుంటుంది. ముల్లంగి పచ్చడి, పరాటాలు, సలాడ్, ముఖ్యంగా సాంబార్ ముల్లంగి వేస్తే.. చాలా ఇష్టంగా తింటారు. చాలామంది ముల్లంగి దుంపను వంటకు వాడి.. ముల్లంగి ఆకులను చెత్తగా భావించి బయట పారేస్తూ ఉంటారు. మీరూ ఈ కోవకు చెందితే.. పెద్ద తప్పు చేస్తున్నట్లే. ముల్లంగి ఆకుల్లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఈ ఆకుల్లో విటమిన్ కె, విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, ఫోలేట్, కాల్షియం వంటి పోషకాలు నిండి ఉంటాయి. ముల్లంగి అకుల రుచి కూడా అద్భుతంగా ఉంటాయి. ముల్లంగి ఆకులతో పప్పు, కర్రీ, పరాటా, ముల్లంగి ఆకులు ఆలూ కర్రీ ఇలా రకరకాలు వండుకోవచ్చు. ముల్లంగి ఆకులు మన ఆహారంలో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు అంటున్నారు.
ముల్లంగి ఆకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. పేగుల కదలికలను సులభతరం చేస్తుంది. మలబద్ధకం, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి రక్షిస్తుంది. మీరు జీర్ణ సమస్యల కారణంగా ఇబ్బంది పడుతుంటే.. మీ డైట్‌లో ముల్లంగి ఆకులను కచ్చితంగా చేర్చుకోండి.
రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. శీతాకాలంలో రోగనిరోధక శక్తి కొంత మందగిస్తుంది. దీనికారణంగా.. జలుబు, ఫ్లూ, ఇన్ఫెక్షన్లు ఎక్కువగా దాడి చేస్తాయి. ముల్లంగి ఆకుల్లో విటమిన్ సి ఉంటుంది. విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఈ సీజన్‌లో ఇమ్యూనిటీని బూస్ట్ చేసుకోవడానికి.. డైట్‌లో ముల్లంగి ఆకులు చేర్చుకోండి. లో బీపీ ఉన్నవారు.. వారి డైట్‌లో ముల్లంగి ఆకులు చేర్చుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు. ముల్లంగి ఆకుల్లో సోడియం ఉంటుంది. ఇది రక్తపోటును స్థిరీకరించడానికి తోడ్పడుతుంది.
డయాబెటిస్ ఫ్రెండ్లీ.. డయాబెటిస్ పేషెంట్స్ ముల్లంగి గొప్ప డైట్ ఆప్షన్ అని నిపుణులు అంటున్నారు. ముల్లంగి ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. దీనిలో ఫైబర్ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ ఉంచుతాయి.

# విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్..

## ఉచితంగా స్పోర్ట్స్ సూట్, షూస్



తెలంగాణ: ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి నడుం బిగించింది. పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటోంది. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థినులకు ఉచితంగా స్పోర్ట్స్ షూస్, సూట్లు ఇవ్వాలని నిర్ణయించింది. అంతేకాదు, ఐటీఐ కళాశాలలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేస్తోంది. మరిన్ని విద్యా సంస్థలను ఏర్పాటు చేయనుంది. ఈ సంస్కరణలు విద్యారంగంలో ఎలాంటి మార్పులు తీసుకొస్తాయో చూడాలి.

తెలంగాణ ప్రభుత్వం.. రాష్ట్ర విద్యా వ్యవస్థలో కీలక సంస్కరణలు చేసింది. రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. అలానే విద్యార్థుల కోసం అనేక రకాల కార్యక్రమాలు అమలు చేస్తోంది. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తుంది. ఈ పాఠశాలలో అన్ని హంగులు కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ విద్యార్థులందరికీ ఉచితంగా స్పోర్ట్స్ షూస్ , సూట్ ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివే విద్యార్థినిలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కేజీవీబీల్లో చదివే విద్యార్థినిలకు స్పోర్ట్స్ సూట్, షూస్ ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల లక్ష మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. పాఠశాల విద్యా అధికారులు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారంభించారు. సమగ్ర శిక్ష పీఏబీలోనూ కేంద్రం దీనికి అనుమతి ఇచ్చింది. దీనికి అయ్యే ఖర్చులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఇవ్వనున్నది. సర్కార్ నిర్ణయం పట్ల విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇక తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగాఐటీఐ కళాశాలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేసి.. అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా మారుస్తున్నారు. అలానే రూ. 200 కోట్లు ఖర్చుతో.. సుమారు 20–25 ఎకరాల సువిశాల ప్రాంగణంలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు చేపట్టింది. అలానే రాజన్న ఆలయంలో వేదాలకు సంబంధించిన ఆల్ ఇండియా పరీక్షలు నిర్వహించారు. ఇక రానున్న భవిష్యత్తులో వేములవాడ ప్రాంతంలో మరిన్ని విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. హాస్టల్ విద్యార్థుల కోసం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచింది. అలానే ప్రీప్రైమరీ తరగతులను ఏర్పాటు చేసింది. ఇక ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే వారికి ఉచితంగా పుస్తకాలు, బ్యాగ్, షూస్, మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రభుత్వ కృషి వల్ల ఈ సంవత్సరం గవర్నమెంట్ స్కూళ్లో జాయిన్ అయిన విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది. రానున్న రోజుల్లో మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరతారని అధికారులు చెబుతున్నారు.

# ఆ ప్రాంతాల్లో ప్రార్థనా మందిరాలు నిర్మించవద్దు



తెలంగాణ: తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అలాంటి ప్రాంతాల్లో ప్రార్థనా మందిరాలు కట్టవద్దని రిక్వెస్ట్ చేశారు. ఇంతకు అవి ఎలాంటి ప్రదేశాలంటే ప్రభుత్వ స్థలాలు. అవును సర్కార్ జాగాల్లో ప్రార్థనా మందిరాలైన గుడి, చర్చి, మసీదు వంటి వాటిని నిర్మించవద్దని మంత్రి పొన్నం తెలిపారు. ప్రార్థనా మందిరాలు ఏవైనా సరే.. సర్కార్ భూముల్లో ఉండరాదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ ప్రకటన చేశారు. అయితే పొన్నం ఈప్రకటన చేయడానికి కారణం.. తాజాగా బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలో పెద్దమ్మ తల్లి ఆలయం విషయంలో జరిగిన వివాదం. ఇటీవల ప్రభుత్వం ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇది కాస్త వివాదానికి కేంద్ర బిందువుగా మారింది.

తాజాగా మంత్రి పొన్నం దీనిపై స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలం ప్రభుత్వ భూమి అని.. దానిని సర్కార్ అవసరాల కోసం వినియోగించుకోవాలని తమ ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. అయితే కొందరు కావాలనే దేవుళ్లను తీసుకుపోయి ప్రభుత్వ స్థలంలో పెట్టి వివాదం చేస్తున్నారని మంత్రి పొన్నం మండిపడ్డారు. ఇది ఏమాత్రం సరైన చర్య కాదని ఆయన అన్నారు. పైగా తమది సెక్యులర్ ప్రభుత్వమే అని.. అయినా సరే.. దేవుడి పేర్లతో ఓట్లడిగేవాళ్ళు, రాజకీయాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని మంత్రి పొన్నం హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను ప్రజా అవసరాల కోసం ఉపయోగించే రీతి ఇది కాదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

నాలుగైదు రోజుల క్రితం బంజారాహిల్స్, ఎమ్మెల్యే కాలనీలో.. ప్రభుత్వ స్థలంలో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని అధికారులు కూల్చేశారని ఆరోపిస్తూ.. ఆ కాలనీవాసులు ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకురాలు మాధవీలత ఆ ప్రాంతానికి చేరుకుని వారికి మద్దతుగా నిలిచారు. వర్షంలో తడుస్తూనే నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి.. అక్కడ నుంచి తరలించారు. దీన్ని ఉద్దేశించే.. నేడు మంత్రి పొన్నం ప్రార్థనా మందిరాల నిర్మాణానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో త్వరలోనే కాంగ్రెస్ బీసీ నేతలైన మాజీ కేంద్ర మంత్రి శివ శంకర్, రాష్ట్ర మాజీ మంత్రి ముఖేశ్ గౌడ్ విగ్రహాలు పెడతామని తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి, బీసీలకు వారు చేసిన సేవలకు గుర్తింపుగా ఆ ఇద్దరు నేతల విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే దీనిపై ప్రకటన చేస్తామన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి ఫిక్స్..!

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి ఫిక్స్ అయినట్లు తెలిసింది. కాంగ్రెస్ అభ్యర్థిగా గత ఎన్నికల్లో ఇక్కడి నుంచే పోటీ చేసిన మహ్మద్ అజారుద్దీన్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. మైనారిటీల విజ్ఞప్తి మేరకు అధిష్ఠానం అజారుద్దీన్ వైపే మొగ్గు చూపినట్లు తెలిసింది. అయితే అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఇక హైదరాబాద్‌లో కాంగ్రెస్ బలాన్ని చాటడానికి ఈ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. బీఆర్ఎస్, బీజేపీ కూడా విజయం కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాయి.



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది హాట్ టాఫిక్‌గా మారింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో ఇక్కడ బైపోల్ రాగా.. అధికార కాంగ్రెస్ నుంచి ఎవరు పోటీ చేస్తారనే విషయం ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ పార్టీ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యర్థి ఎంపికపై ఓ క్లారిటీ ఇచ్చారు. స్థానిక వ్యక్తికే టికెట్ ఇస్తామని ప్రకటించారు.

ఈ ఉప ఎన్నికకు కాంగ్రెస్ నుంచి పలువురి పేర్లు చర్చల్లో ఉన్నాయి. గతంలో ఇదే స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన భారత మాజీ క్రికెటర్, సీనియర్ కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్ , దివంగత నేత పీజేఆర్ కూతురు విజయారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన రోహిన్‌రెడ్డి, నవీన్ యాదవ్, నాంపల్లి నుంచి పోటీ చేసి ఓడిపిపోయిన ఫిరోజ్ ఖాన్ తదితరులు రేసులో ఉన్నారు. తాజాగా, కాంగ్రెస్ మైనారిటీ ప్రతినిధులు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ను కలిశారు. కేబినెట్‌లో మైనారిటీలకు ప్రాతినిధ్యం లేనందున.. కనీసం ఈ ఉప ఎన్నిక టికెట్‌ను తమ వర్గానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో వారు అజారుద్దీన్ పేరును బలంగా బలపరిచినట్లు సమాచారం. ఈ విజ్ఞప్తిని పీసీసీ చీఫ్ పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లగా.. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అజారుద్దీన్ వైపే అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయమై తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌లు సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తున్నట్లు తెలిసింది. అభ్యర్థిగా అజారుద్దీన్ పేరును ఫిక్స్ అయ్యారని.. అధికారికంగా ప్రకటించటం ఒక్కటే మిగిలి ఉందని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటు న్నాయి. కాగా, ఈ నిర్ణయంపై ఫిరోజ్ ఖాన్ అసహనం వ్యక్తం చేశారు. ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆయన.. గెలిచే వారికే అవకాశం ఇవ్వాలని అన్నారు. స్థానికులకే టికెట్ ఇస్తామనటం సరికాదన్నారు. రాహుల్, ప్రియాంక ఎక్కడ్నుంచి ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారో ఓసారి తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. కాగా, ఈ ఉప ఎన్నికను అన్ని పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. హైదరాబాద్‌లో కాంగ్రెస్ బలాన్ని చూపించడానికి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇది ఒక బలమైన సంకేతంగా కాంగ్రెస్ భావిస్తుంది. ఈ ఉప ఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనుందని.. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది. బీజేపీ సైతం జూబ్లీహిల్స్ బైపోల్‌లో విజయం సాధించి సత్తా చాటాలని ఉవ్విలూరుతోంది.

# డమ్మీ బ్యాంకు పెట్టి రూ.140 కోట్లు కొట్టేశారు..

తెలంగాణ: ప్రధాన మంత్రి ముద్రా యోజన పేరుతో డమ్మీ బ్యాంకు పెట్టి నిరుద్యోగులు, అమాయకుల నుంచి రూ. 140 కోట్లు కొల్లగొట్టిన తిప్పనేని రామదాసప్ప నాయుడు, అతని కుమారుడు సాయికిరణ్‌ను తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. 'ముద్రా అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీ-స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ' పేరుతో కేంద్ర పథకాలను అడ్డం పెట్టుకుని, ఉద్యోగాలు, అధిక వడ్డీ ఆశచూపి వీరు మోసానికి పాల్పడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా నమోదైన కేసుల దర్యాప్తులో భాగంగా వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

డమ్మీ బ్యాంకు పెట్టి రూ.140 కోట్లు కొల్లగొట్టిన తండ్రీకొడుకులను పోలీసులు అరెస్టు చేశారు. అమాయకులు, నిరుద్యోగ యువకులను టార్గెట్ చేసి వీరు భారీ మోసానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అడ్డంపెట్టుకొని డమ్మీ బ్యాంకు ఏర్పాటు చేసి కోట్లు కొట్టేసినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి ముద్రా యోజన స్కీమ్, సొసైటీలో డిపాజిట్ల పేరుతో ఏపీకి చెందిన తిప్పనేని రామదాసప్ప నాయుడు, అతని కుమారుడు సాయికిరణ్ ఈ మోసాలకు పాల్పినట్లు తెలిపారు. రామదాసప్ప నాయుడును అమరావతిలో, సాయికిరణ్‌ను మంగళవారం హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిని నాంపల్లి కోర్టులో హాజరుపరిచి చంచల్‌గూడ జైలుకు రిమాండ్‌కు తరలించినట్లు సీఐడీ చీఫ్ శిఖా గోయల్ వెల్లడించారు. పోలీసులు ప్రకారం.. ఏపీకి చెందిన రామదాసప్ప నాయుడు, సాయికిరణ్ మరికొంతమందితో కలిసి 'ముద్రా అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీ-స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్'ని స్థాపించారు. ఇది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థ అని.. త్వరలో బ్యాంకుగా మారబోతోందని విస్తృతంగా ప్రచారం చేశారు. తెలుగు పత్రికల్లో ప్రకటనలు ఇచ్చి 2 వేల మందికి 'గవర్నమెంట్ మార్కెటింగ్ సూపర్ వైజర్లుగా' ఉద్యోగాలు ఆఫర్ చేశారు. సొసైటీ సభ్యులందరూ శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులవుతారని నమ్మించారు. ఈ ప్రకటనలను నమ్మి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి అనేక మంది నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగాల్లో చేరేందుకు ఆసక్తి చూపిన వారి నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్లను డిపాజిట్‌గా తీసుకున్నారు. అనంతరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో 330 బ్రాంచీలను తెరిచి, 1600 మంది ఉద్యోగులను నియమించారు. వీరి నుంచి సెక్యూరిటీ కింద షేర్ క్యాపిటల్, ఇన్వెస్ట్‌మెంట్ బాండ్ల పేరుతో భారీగా డబ్బులు సేకరించారు. మార్కెటింగ్ సూపర్ వైజర్లుగా చేరిన వారికి సొసైటీలో డిపాజిట్లు చేయించాలనే టార్గెట్లు విధించారు. ముద్ర అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీ-స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ పూర్తి స్థాయిలో బ్యాంకుగా పనిచేస్తుందని, రైతులు, నిరుద్యోగ యువకులు తమ సొసైటీలో పెట్టుబడులు పెడితే అధిక వడ్డీతో లాభాలు వస్తాయని నమ్మబలికారు. ఈ విధంగా రైతులు, రోజువారీ కూలీలు, చిన్న వ్యాపారుల నుంచి డిపాజిట్లు, ఏపీఐఐసీ లిమిటెడ్ ప్లాట్లలో పెట్టుబడుల పేరుతో రూ. 140 కోట్లు సేకరించారు. డబ్బులు సేకరించిన తర్వాత సొసైటీలో డిపాజిట్ చేసిన వారికి తిరిగి చెల్లింపులు చేయకుండా ఉద్యోగుల వద్ద తీసుకున్న సెక్యూరిటీ డిపాజిట్లు వెనక్కి ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ ఘటనపై తెలంగాణ వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులన్నింటినీ సీఐడీ దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తులో భాగంగా తిప్పనేని రామదాసప్ప నాయుడు, సాయికిరణ్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# చంపి ఫేమస్ అయిపోతా'..

రంగారెడ్డి: కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో జరిగిన దారుణం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. గ్రామానికే చెందిన ఓ యువకుడితో ఫోన్‌లో మాట్లాడుతోందనే నెపంతో తన అక్క రుచిత (21)ను తమ్ముడు రోహిత్ గొంతు నులిమి హత్య చేశాడు. ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోవా.. అంటూ కిరాతకంగా చంపేశాడు. తండ్రి ఫిర్యాదులో పోలీసులు రోహిత్‌ను అదుపులోకి తీసుకున్నారు. 'ఫేమస్' అవ్వాలనే విపరీత ఆలోచనతోనే రోహిత్ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. పోలీసుల దర్యాప్తులో రోహిత్ ఫోన్‌లో గుర్తించిన ఒక ఇన్‌స్టాగ్రామ్ రీల్ ఈ కేసును కీలక మలుపు తిప్పింది. హత్య ముందు రోహిత్ ఇన్‌స్టాలో ఓ వీడియో పోస్టు చేశాడు. 'బాగా ఫేమస్ అవ్వాలి మామా.. బాగా బతికి పేరు తెచ్చుకునే ఓపిక లేదు.. బాగా చంపి ఫేమస్ అయ్యేదా' అనే డైలాగ్‌తో ఉన్న ఆడియోతో రోహిత్ రీల్ చేశాడు. ఆ వీడియో పోస్ట్ చేసిన కాసేపటికే తమ్ముడు రోహిత్ అక్క రుచితను దారుణంగా గొంతు నులిమి చంపేశాడు. ముందు పరువు హత్యగా భావించగా.. పథకం ప్రకారం 'ఫేమస్' అవ్వటం కోసమే హత్య చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. రుచిత తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన యువతలో పెరుగుతున్న విపరీత పోకడలు, సామాజిక మాధ్యమాల ప్రభావం ఎంత ప్రమాదకరంగా మారుతున్నాయో తెలియజేస్తోంది. త్వరగా ఫేమస్ అయిపోవాలని కొందరు నేరాలకు పాల్పడటం, హింసాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం వంటి ధోరణులు ఆందోళన కలిగిస్తున్నాయి. లైకులు, షేర్లు, ఫాలోవర్ల కోసం యువత ఎంతకైనా తెగించడానికి సిద్ధపడుతున్నారు.

# సైబర్ కేటుగాడికి షాకిచ్చిన మహిళ..

హైదరాబాద్: ఓ మహిళ తన తెలివితేటలతో సైబర్ మోసాన్ని అడ్డుకుంది. ట్రూకాలర్‌లో 'యాక్సిస్ బ్యాంక్' అని కనిపించిన నంబర్ నుంచి ఆమెకు కాల్ రాగా సమయస్ఫూర్తితో వ్యవహరించి మోసాన్ని అడ్డుకుంది. తన భర్త పేరు తప్పుగా చెప్పటంతో ఇది మోసమని గ్రహించి వెంటనే కాల్ పెట్టేసింది. ఈ ఘటన సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. నకిలీ ఫోన్ కాల్స్, లింకులు, వాట్సాప్, టెలిగ్రామ్ ఫైల్స్, ఎస్సెమ్మెస్‌లతో అమాయకులను బురిడీ కొట్టించి వారి ఆర్థిక లావాదేవీలను కొల్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే, అలాంటి ఓ మోసగాడికి హైదరాబాద్‌లో ఓ మహిళ తన తెలివితేటలతో గట్టి షాకిచ్చింది. ట్రూకాలర్ యాప్‌లో 'యాక్సిస్ బ్యాంక్' అని చూపించినప్పటికీ.. ఆమె అప్రమత్తతతో మోసం బారిన పడకుండా బయటపడింది. ఒక్క ప్రశ్నతో సైబర్ కేటుగాడి ఆశల్ని తలకిందులు చేసింది. ఈ మేరకు జరిగిన ఘటనను ఓ వ్యక్తి ట్విట్టర్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'మా సహోద్యోగి ఒకరికి మంగళవారం ఒక ఫోన్ కాల్ వచ్చింది. ట్రూకాలర్‌లో 'యాక్సిస్ బ్యాంక్' అని కనిపించడంతో ఆమె పెద్దగా అనుమానించలేదు. అవతలి వ్యక్తి (సైబర్ కేటుగాడు) 'మేడం, ఇప్పుడే మీ హస్బెండ్‌తో మాట్లాడాం. మీకు లోన్ ప్రాసెస్ చేయమని చెప్పారు.. మీరు వివరాలు ఇస్తే మొదలుపెడతాము' అని ఫోన్‌లో చెప్పాడు. మోసగాడి మాటలు విన్న ఆమెకు వెంటనే అనుమానం వచ్చింది. తన భర్త గురించి ఎలాంటి సమాచారం లేకుండానే లోన్ గురించి ఫోన్ చేయటంపై వెంటనే అప్రమత్తమైంది. వెంటనే 'చాలా సంతోషం అండీ.. మా ఆయనతో మాట్లాడారు కదా.. ఆయన పేరు చెప్పండి' అని అడిగింది. ఈ ఊహించని ప్రశ్నతో మోసగాడు ఒక్కసారిగా ఖంగుతున్నాడు. ఏదో ఒకటి చెప్పాలి కాబట్టి.. ఆమె లాస్ట్ నేమ్‌ను చెప్పాడు. అయితే అది ఆమె తండ్రి పేరు.. ఆయన చాలా కాలం క్రితమే మరణించాడు. సైబర్ కేటుగాడు సమాధానంతో ఆమెకో క్లారిటీ వచ్చింది. అది ఫేక్ కాల్ అని భావించి వెంటనే ఫోన్ పెట్టేసింది. ఇలా సైబర్ కేటుగాడి ఎత్తులను ఆ మహిళ ఒక్క ప్రశ్నతో తలకిందులు చేసింది. ఈ ఘటన సైబర్ మోసగాళ్లు ఎంత తెలివిగా వ్యవహరిస్తున్నారో, మన వ్యక్తిగత వివరాలను ఎలా సేకరిస్తున్నారో తెలియజేస్తుంది. ట్రూకాలర్ వంటి యాప్‌లు నంబర్‌ను గుర్తించినప్పటికీ.. కాల్ చేసేవారి ఉద్దేశాన్ని గుర్తించలేవు. ఈ ఘటనలో ఆ మహిళ చూపిన అప్రమత్తత, తెలివితేటలు అందరికీ ఆదర్శప్రాయం. ఇలాంటి మోసగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే.. ఎవరికీ మీ వ్యక్తిగత లేదా ఆర్థిక వివరాలను ఫోన్ ద్వారా లేదా అపరిచిత లింకుల ద్వారా తెలవపద్దు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే సంబంధిత బ్యాంకు లేదా సంస్థ అధికారిక వెబ్‌సైట్ లేదా కస్టమర్ కేర్‌ను నేరుగా సంప్రదించి నిర్ధారించుకోవడం ఉత్తమం.





# కీలక నిర్ణయం తీసుకున్న దక్షిణ మధ్య రైల్వే..

తెలంగాణ: దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో భాగంగా.. హైదరాబాద్ నుంచి వెళ్లే ప్రయాణికులు రైళ్లు వెళ్లే తేదీలను గమనించి ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలని సూచించారు. నాన్ ఇంటర్ లింకింగ్ పనుల్లో భాగంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా సెప్టెంబర్ 9వ తేదీన చర్లపల్లి నుంచి దర్భంగా వెళ్లే రైలు, ఆగస్టు 21, 28న హైదరాబాద్ నుంచి రాక్సౌల్‌కు వెళ్లే రైళ్లను రద్దు చేశారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ప్రయాణించే వారు రద్దు చేసిన రైళ్ల తేదీలను గమనించి.. తమ ప్రయాణ ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ నిర్ణయం ఆగ్నేయ రైల్వే చక్రధర్‌పూర్ డివిజన్ ఝార్సుగూడ గూడ్స్ యార్డ్ పునర్నిర్మాణంలో భాగంగా తీసుకున్నారు.

**రద్దు అయిన కీలక రైళ్లు..**

ప్రయాణికులు గమనించాల్సిన ముఖ్యమైన రైళ్ల రద్దు వివరాలు ఇక్కడ ఉన్నాయి.. దర్భంగ-చర్లపల్లి (17008) రైలు: ఆగస్టు 29, సెప్టెంబర్ 12 తేదీల్లో రద్దు. చర్లపల్లి-దర్భంగ (17007) రైలు: సెప్టెంబర్ 9న రద్దు. హైదరాబాద్-రాక్సౌల్ (17005) రైలు: ఆగస్టు 21, 28 తేదీల్లో రద్దు. రాక్సౌల్-హైదరాబాద్ (17006) రైలు: ఆగస్టు 24, 31 తేదీల్లో రద్దు.

మరికొన్ని రైళ్లను కూడా రైల్వే అధికారులు వెల్లడించారు.. వాటిలో.. వాస్కోడ గామా-జసిది (17321): ఆగస్టు 22న రద్దు. జసిది-వాస్కోడ గామా (17322): ఆగస్టు 25న రద్దు. చర్లపల్లి-రాక్సౌల్ (07051): ఆగస్టు 30న రద్దు. రాక్సౌల్-చర్లపల్లి (07052): సెప్టెంబర్ 2న రద్దు. చర్లపల్లి-రాక్సౌల్ (07005): సెప్టెంబర్ 1న రద్దు. రాక్సౌల్-చర్లపల్లి (07006): సెప్టెంబర్ 4న రద్దు. హెచ్.ఎస్. నాందేడ్-సంత్రగచి (12767): సెప్టెంబర్ 8న రద్దు. సంత్రగచి-హెచ్.ఎస్. నాందేడ్ (12768): సెప్టెంబర్ 10న రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

**అమృత్ భారత్ స్టేషన్ పథకం..**

ఇదిలా ఉండగా.. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనుల కారణంగా.. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే లేదా అక్కడికి చేరుకునే పలు రైళ్ల రాకపోకల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. కొన్ని రైళ్లను తాత్కాలికంగా చర్లపల్లి, నాంపల్లి, కాచిగూడ వంటి ఇతర స్టేషన్లకు దారి మళ్లించారు. ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలను ఖరారు చేసుకునే ముందు, రైల్వే వెబ్‌సైట్‌లు, యాప్‌లు లేదా రైల్వే విచారణ కేంద్రాలను సంప్రదించి.. తాజా సమాచారాన్ని తెలుసుకోవడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు.

# 18 గ్రామాలకు స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్లే..



తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సర్వం సిద్ధం అయ్యింది. రాష్ట్ర ఎన్నికల అధికారులు స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి.. నోటిఫికేషన్ విడుదల చేయడమే మిగిలింది. తెలంగాణ హైకోర్టు కూడా సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎన్నికల నిర్వహణకు సమయం దగ్గర పడుతుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం చేసిన బిల్లు ఆమోదం పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం వెల్లడవ్వలేదు. ఈ అంశం ఓ కొలిక్కి వస్తే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందంటున్నారు. ఇదిలా ఉంటే ఓ ఆసక్తికర వార్త వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలోని ఓ మండలంలో ఉన్న 18 గ్రామాలకు స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్టే అని చెబుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా .. పటాన్ చెరువు, జిన్నారం మండలాల్లోని 18 గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ఇందుకు గాను 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్‌కు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవవర్మ ఆమోదం తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా ఆ 18 గ్రామ పంచాయతీలను స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నుంచి తొలగించనున్నారు. అలానే 18 ఈ గ్రామాల ఓటర్లను మున్సిపాలిటీలో కలపనున్నారు. దీంతో ఈ 18 గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్లే అని చెబుతున్నారు. తెలంగాణ కేబినెట్ రాష్ట్రంలో కొత్తగా రెండు మున్సిపాలిటీలను ఏర్పాటు చేస్తూ తీర్మానం చేసింది. జిన్నారం, ఇంద్రేశంలను మున్సిపాలిటీలుగా ప్రకటించింది. ఈక్రమంలో వీటి పరిధిలోని అనగా పటాన్ చెరువులో 8, జిన్నారంలో 10 గ్రామాలను కొత్త మున్సిపాలిటీలో విలీనం చేసింది ప్రభుత్వం. ఈ నిర్ణయం వల్ల ఎంపీటీసీ స్థానాలతో పాటుగా ఒక ఎంపీపీ స్థానం కూడా తగ్గుతుందని అధికారులు తెలిపారు.

**ఉపాధి హామీ పథకానికి దూరం**

ఈ 18 గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో ఆ గ్రామాల ప్రజలు ఉపాధి హామీ పథకానికి దూరం కానున్నారు. ఈ గ్రామాలు మున్సిపాలిటీల్లో కలవడం వల్ల ఇక నుంచి ఈ గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం వర్తించదు. గ్రామస్తులు ఈ అంశంపై స్పందిస్తూ.. ప్రభుత్వమే తమకు ఏదో ఒక ఉపాధి కల్పించేలా చూడాలని వేడుకుంటున్నారు.



# ఉప్పెన లెవల్లో డ్యూడ్ విజయం

మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్ ఎర్నేని, రవిశంకర్ కొత్త దర్శకులకు దన్నుగా నిలుస్తారనే విషయం మరోసారి రుజువైంది. అప్పట్లో వైష్ణవ్ తేజ్ , కృతిశెట్టిని హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'ఉప్పెన' సినిమాను నిర్మించింది. ఆ మూవీతో బుచ్చిబాబు సానా దర్శకుడిగా పరిచయం అయ్యాడు. కొత్త వాళ్ళతో తీసిన 'ఉప్పెన' సినిమా ఘన విజయాన్ని సాధించింది. ఏకంగా వంద కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. సింగిల్ లాంగ్వేజ్ లోనే ఆ సినిమా ఆ రికార్డ్ ను సాధించడం విశేషం. ఓ కొత్త హీరో, హీరోయిన్ల సినిమా ఆ స్థాయి వసూళ్ళను గతంలో ఎప్పుడూ చేయలేదు. అయితే దానిని నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థే ఇప్పుడు అదే రికార్డ్ ను రిపీట్ చేసింది. ప్రదీప్ రంగనాథన్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'డ్యూడ్' మూవీని నిర్మించింది. దీపావళి కానుకగా విడుదలైన ఈ సినిమాతో కీర్తీశ్వరన్ దర్శకుడిగా పరిచయం అయ్యాడు. గతంలో ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించి 'లవ్ టుడే', 'డ్రాగన్' చిత్రాలు మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు 'డ్యూడ్' సైతం చక్కని విజయాన్ని అందుకుని అతనికి హ్యాట్రిక్ ను అందించింది. ఈ సినిమా ఇంతవరకూ వంద కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దాంతో చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సైతం హర్షం వ్యక్తం చేసింది. 'ఉప్పెన' తర్వాత నూతన దర్శకుడితో తాము తీసిన 'డ్యూడ్' సైతం వందకోట్ల గ్రాస్ వసూలు చేయడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లోనూ కొత్త దర్శకులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తామని తెలిపింది.

# ఖైదీ మూవీకి 42 ఏళ్లు

అగ్ర కథానాయకుడు చిరంజీవి కెరీర్‌లోని హిట్ సినిమాలు అనగానే గుర్తొచ్చే మొదటి పేరు 'ఖైదీ' . 1983లో విడుదలైన ఈ చిత్రం చిరంజీవిని స్టార్ హీరో చేసింది. 'ఖైదీ' విడుదలై నేటికి 42 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరంజీవి టీమ్ ఓ స్పెషల్ వీడియోను పంచుకుంది. తెలుగు సినిమా చరిత్రలో మార్పు తీసుకువచ్చిన పేరు 'ఖైదీ అని పేర్కొంది. ఈ సినిమా అప్పట్లో సూపర్ డూపర్ హిట్‌గా నిలిచింది. ఇందులో చిరు సరసన మాధవి నటించింది. మిగతా పాత్రల్లో రావుగోపాలరావు, నూతన్ ప్రసాద్, రంగనాథ్, సంగీత తదితరులు నటించారు.





# మీకేమి అనిపిస్తుందో అదే నిజం..

ఎప్పుడు చెప్పలో అప్పుడే చెబుతానంటూ రిప్లై విజయ్ దేవరకొండతో తన ఎంగేజ్‌మెంట్‌పై నటి రష్మిక ఆసక్తికర సమాధానం చెప్పి తప్పించుకున్నారు. రష్మిక తాజాగా ఓ ప్రెస్‌మీట్‌లో రష్మికను ఓ అభిమాని విజయ్‌తో నిశ్చితార్థం గురించి అడిగారు. దానికి ఆమె ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఎప్పుడు చెప్పాలో అప్పుడే చెబుతాను. ఈ విషయంలో మీకు ఏమనిపిస్తుందో అదే నిజం' అని అన్నారు. ప్రస్తుతం రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ప్రచారంలో బిజీగా ఉన్నారు. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియా సమావేశాల్లో పాల్గొంటూ జోష్ పెంచుతున్నారు. తనకెంతో ఇష్టమైన 'డియర్ కామ్రేడ్' గురించి మాట్లాడారు. అలాగే విజయ్‌తో ఎంగేజ్‌మెంట్ పైనా స్పందించారు. సినిమా రిలీజ్ అయినప్పుడు కాకుండా కొన్నేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే ఉపయోగం లేదని ఆమె అన్నారు. విజయ్ దేవరకొండ, ఆమె జంటగా నటించిన ప్రేమకథా చిత్రం 'డియర్ కామ్రేడ్'. భరత్ కమ్మ దర్శకుడు. 2019లో విడుదలైన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఈ సినిమా తమకెంతో ప్రత్యేకమని విజయ్, రష్మిక ఎన్నో సందర్భాల్లో వెల్లడించారు. తాజాగా రష్మిక దీనిపై స్పందిస్తూ.. అప్పుడు ఆదరణ దక్కలేదని.. కానీ, ఇప్పుడు యూట్యూబ్‌లో అందరూ దీని గురించే మాట్లాడుకుంటున్నారని అన్నారు. డియర్ కామ్రేడ్'ను థియేటర్‌లో ఆడియన్స్‌తో పాటు చూశాను. కానీ, మేం ఆశించిన ఫలితం రాలేదు. నా దృష్టిలో ఇప్పటికీ అది ఒక గొప్ప చిత్రమే. ఆ సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వచ్చిన తర్వాత కూడా 'దీన్ని ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్ల డానికి మనం ఇంకా ప్రయత్నిద్దాం' అని చిత్ర బృందానికి చెప్పాను. కానీ, అది ఫలించలేదు. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు ఆ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లో 'డియర్ కామ్రేడ్' గురించి పోస్ట్‌లు పెడుతున్నారు. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందని నేను అప్పుడు చెబితే ఎవరూ వినలేదు. ఒక సినిమా కోసం దర్శకనిర్మాతలు ఎంతో కష్టపడతారు. దానికి తగిన ఫలితం రాకపోతే నిజంగా బాధగా ఉంటుంది.




# రామాయణ పారితోషికం క్యాన్సర్ బాలలకు విరాళం

పెద్ద మనసు చాటుకున్న వివేక్ ఒబెరాయ్




బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ తన గొప్పమనసుతో మరోసారి వార్తల్లో నిలిచారు. అగ్ర దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వంలో రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం సినిమాలో రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో కథానాయకుడిగా నటిస్తుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటించబోతుంది. రావణుడిగా యష్ నటిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ విభిషణుడి పాత్రలో నటించబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ పాత్రకు సంబంధించిన పారితోషికంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు వివేక్. 'రామాయణం' సినిమాకు తాను అందుకునే పూర్తి పారితోషికాన్ని విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు వివేక్ ప్రకటించారు.


# ఫౌజీ మూవీలో యంగ్ ప్రభాస్‌గా దర్శన్

సూపర్ స్టార్ కృష్ణ చిన్నల్లుడు, మహేశ్ బాబు బావ సుధీర్ బాబు ప్రస్తుతం తెలుగు సినిమా రంగంలో హీరోగా తనకంటూ ఓ గుర్తింపును సంపాదించుకున్నాడు. కృష్ణ చిన్నకూతురు ప్రియదర్శిని భర్త అయిన సుధీర్ బాబు తన కొడుకులనూ సినిమా రంగంలోకే తీసుకొస్తుండటం విశేషం. ప్రియదర్శిని, సుధీర్ బాబు జంటకు ఇద్దరు కొడుకులు. పెద్దబ్బాయి చరిత మానస్. ఇతను గతంలో 'భలే భలే మొగాడివోయ్' చిత్రంలో చిన్నప్పటి నాని (ఔజీనితి) గా నటించాడు. అలానే చిన్న కొడుకు దర్శన్ కూడా కొన్ని సినిమాల్లో నటించాడు. 2018లో వచ్చిన 'గూఢచారి'లో చిన్నప్పటి అడివి శేష్ గానూ, 2022లో వచ్చిన 'సర్కారు వారి పాట'లో చిన్నప్పటి మహేశ్ బాబు గానూ దర్శన్ నటించాడు. తాజాగా సుధీర్ బాబు తనయుడు దర్శన్ 'ఫౌజీ' మూవీలో యంగ్ ప్రభాస్ గా నటిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా అతని తండ్రి సుధీర్ బాబు తెలిపాడు. సుధీర్ బాబు నవంబర్ 7న విడుదల కాబోతున్న తన తాజా చిత్రం 'జటాధర' ప్రమోషన్స్ సమయంలో ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ సినిమాలో భారీ సంస్కృత సంభాషణలు ఉన్నాయని, వాటిని చాలా సులువుగా, సునాయాసంగా దర్శన్ చెప్పేశాడని యూనిట్ సభ్యులు అంటున్నారు. 'ఫౌజీ' చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న 'ఫౌజీ'తో ప్రభాస్ సరసన ఇమాన్వీ హీరోయిన్ గా నటిస్తోంది.



# అడవిశేష్ డెకాయిట్ ఉగాదికి రిలీజ్

అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' . తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 2026 ఉగాదిని పురస్కరించుకుని మార్చి 19న ఈ సినిమాని విడుదల చేయనున్నారు. సంబంధిత పోస్టర్‌ను అడివి శేష్ సోషల్ మీడియాలో పంచుకుంటూ.. 'ఈసారి మామూలుగా ఉండదు. ముందుకు వెళ్లడమే తప్ప వెనక్కి చూడాల్సిన అవసరం లేదు' అని క్యాప్షన్ పెట్టారు. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటిస్తున్న తొలి



తెలుగు చిత్రమిదే. విభిన్న ప్రేమకథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తొలుత హీరోయిన్‌గా శ్రుతిహాసన్ ఎంపికైన సంగతి తెలిసిందే. కానీ, ఆమె స్థానంలో ఇప్పుడు మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. డిసెంబరు 25న విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం గతంలో వెల్లడించగా.. ఇప్పుడు వాయిదా వేసింది. అడివిశేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రం డెకాయిట్ ముందుగా వచ్చిన వార్తల ప్రకారం క్రిస్మస్‌కు ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. అయితే ఎవరూ ఊహించని విధంగా కొత్త తేదీ ప్రకటిస్తామంటూ తెలిపారు మేకర్స్. ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. అడివి శేష్, మృణాళ్ ఠాకూర్ జీప్‌లో ఉండగా.. ఈ ఇద్దరూ గన్‌తో శత్రువులను ఎదుర్కొంటూ తమను తాము రక్షించుకుంటున్న కొత్త పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీని సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,